RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 257, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, సోమవారం - 22 - డిసెంబర్ - 2025, వెల రూ.5/-

## ఉక్రెయిన్‌పై పుతిన్ సంచలన ప్రకటన

యుద్ధక్షేత్రంలో మా బలగాలు దూసుకెళ్తున్నాయి

ఏడాది చివరికల్లా వ్యూహాత్మకంగా మరిన్ని విజయాలు



వార్షిక మీడియా భేటీలో రష్యా అధ్యక్షుడు పుతిన్ వెల్లడి

2లో

# కొత్త బడ్జెట్‌కు త్వరలో ప్రతిపాదనలు

అన్ని శాఖలను కోరనున్న ఆర్థికశాఖ

### ప్రస్తుత ఏడాది ఆదాయ లక్ష్యాల సాధన కష్టమేనా? మార్చికి రూ.2.60 లక్షల కోట్ల ఆదాయం!



హైదరాబాద్: వచ్చే ఆర్థిక సంవత్సరం(2026-27) బడ్జెట్ ప్రతిపాదనలపై రాష్ట్ర ఆర్థికశాఖ ద ృష్టి సారించింది. వచ్చే ఫిబ్రవరి లేదా మార్చిలో శాసనసభలో ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న కొత్త బడ్జెట్‌కు ప్రతిపాదనలు పంపాలని అన్నిశాఖలకు త్వరలో ఉత్తర్వులు జారీకానున్నాయి. అవి అందిన తర్వాత శాఖల వారీగా మంత్రులు, కార్యదర్శులతో ఆర్థికశాఖ మంత్రి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్షలు జరిపి బడ్జెట్ కేటాయింపుల అంచనాలపై చర్చించనున్నారు. ప్రస్తుత ఏడాది పన్నుల ద్వారా రూ.1.75 లక్షల కోట్లకు పైగా ఆదాయం వస్తుందని ఈ ఏడాది(2025-26) బడ్జెట్‌లో ప్రభుత్వం అంచనా వేసింది. ఇప్పటివరకు రూ.లక్ష కోట్ల వరకు వచ్చినట్లు అంచనా. మార్చి నాటికి పన్నుల వసూళ్లు బాగా పుంజుకుంటాయని సీనియర్ అధికారులు తెలిపారు. మిగతా..2లో



2లో

## ‘కేసీఆర్ ఎలా ఉన్నారు?’..

- బీఆర్ఎస్ ఎంపీలను అడిగి తెలుసుకున్న ప్రధాని
- పార్లమెంట్‌లో ప్రధానితో భేటీ అయిన బీఆర్ఎస్ ఎంపీలు
- సిరిసిల్ల-కోరుట్ల జాతీయ రహదారి విస్తరణపై వినతిపత్రం
- ప్రధాని ఆసక్తిపై రాజకీయ వర్గాల్లో మొదలైన చర్చ



## 27 లేదా 28 నుంచి అసెంబ్లీ సమావేశాలు?

మూడు రోజులపాటు సమావేశాలు జరిగే అవకాశం

7 ఆర్డినెన్స్‌ల స్థానంలో బిల్లులు ప్రవేశపెట్టనున్న సర్కారు

జెడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అమలు ఎలా?

అన్ని రాజకీయ పక్షాల నుంచి అభిప్రాయాల కోసం చర్చ

హైదరాబాద్: ఈనెల 27 లేదా 28వ తేదీన అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయించినట్లు సమాచారం. ఈ సమావేశాలను మూడు రోజులపాటు నిర్వహించే అవకాశం ఉన్నట్లు తెలి సింది. ఇందుకోసం సీఎం అధ్యక్షతన ఈనెల 22న అనధికారిక మంత్రివర్గ సమావేశం జరగనున్నట్లు తెలిసింది. సచివాలయంలో మధ్యాహ్నం జరిగే ఈ సమావేశంలో అసెంబ్లీ సమావేశాల తేదీలను ప్రకటించడంతోపాటు ఎన్ని రోజులు నిర్వహించాలన్న అంశంపై కూడా స్పష్టతనివ్వను న్నట్లు సమాచారం. మిగతా..2లో

### సహజీవనంపై హైకోర్టు కీలక తీర్పు..

## ఎవరికి ఓకే? ఎవరికి కాదు?



2లో

సహజీవనంపై అలహాబాద్ హైకోర్టు రెండు కీలక తీర్పులు

అవివాహిత మేజర్లు కలిసి జీవించడం నేరం కాదన్న న్యాయస్థానం

విడాకులు తీసుకోకుండా సహజీవనం చేస్తే చట్టవిరుద్ధమని స్పష్టీకరణ

## 11.49 కోట్ల మందిలో 1.71 కోట్ల పేర్లు తొలగింపు



2లో

తమిళనాడు, గుజరాత్ ముసాయిదా ఓటరు జాబితాపై ఈసీ వెల్లడి




## ‘వైనాట్ 175’ అన్నారు... ‘టీమ్ 11’కే పరిమితం అయ్యారు!

- మంగళగిరితో పోటీ... ఎమ్మెల్యే సవాల్‌ను స్వీకరిస్తున్నా
- మంగళగిరితో పోటీ పడతామన్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు సవాల్ స్వీకరించిన లోకేశ్
- కష్టకాలంలో అండగా నిలిచిన ఆదిరెడ్డి కుటుంబానికి రుణపడి ఉంటా
- ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంటోంది
- జగన్ బెదిరింపులకు భయపడేది లేదు



అమరావతి: అభివ ృద్ధిలో, పార్టీ బలోపేతం చేసే విషయంలో మంగళగిరి నియోజకవర్గంతో పోటీ పడతామంటూ రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చేసిన సవాల్‌ను తాను మనసూర్తిగా స్వీకరిస్తున్నట్లు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. ప్రేమతో ప్రజల మనసులను గెలుచుకుంటూ, మిగతా..2లో






## లోకానికి వెలుగును పంచడానికి యేసు క్రీస్తు జన్మించాడు

### ఆ వెలుగులో ప్రజలందరు నడుచుకోవాలి

### మన్నా చర్చ్ ఉమెన్స్ క్రిస్మస్ వేడుకలలో సిస్టర్ సీ హెచ్ ప్రభావతి





రాజేంద్రనగర్ : నేటి శుభోదయ ప్రతినిధి: లోకానికి వెలుగును పంచడానికి కన్య మరియ గర్భమందు ఏసుక్రీస్తు జన్మించాడని రాజేంద్రనగర్ మన్నా ఫుల్ గాస్పెల్ చర్చ్ పాస్టరమ్మ సిస్టర్ సీహెచ్ ప్రభావతి అన్నారు. చర్చ్ పాస్టర్ రెవరెండ్ సీ హెచ్ జాన్ మోజెస్ అధ్యక్షతన ఆదివారం ఉమెన్స్ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. పరిశుద్ధాత్మ ద్వారా కన్య మరియ గర్భమును ధరించి యేసయ్య కు జన్మనిచ్చిన విధానమును గురించి బైబిల్ లో తెలియచేసిన అనేక విషయాలను వివరించారు. దేవుని ఆజ్ఞలను నెరవేర్చుటలో ఎన్నో ఇబ్బందులు వచ్చినా ధైర్యంగా ఉండాలే అనే విషయాలపై అనేక ఉదాహరణలు ఇచ్చారు. క్రైస్తవ్యం అంటే ఆకలితో ఉన్న వారిని ఆదుకోవడం, బీదలను కటాక్షించి వారికి చేయూత నందించడం అన్నారు. దేవుని బిడ్డలైన వారు ద్రాక్ష తోట ను పోలిన వారై ఉంటారని, ఆయన కిష్టమైన వనం గా ఉండటానికి క్రైస్తవులైన వారు సిద్ధ పడి ఉండాలన్నారు. దేవుని వెలుగులో ప్రతి ఒక్కరూ నడచుకోవాలన్నారు. అప్పుడే నిజమైన క్రిస్మస్ జరుపుకున్న వారముగా ఉంటామన్నారు. దేవుని ఆజ్ఞలను పాటిస్తూ ముందుకు సాగాలన్నారు. ముందుగా సిస్టర్ ఝాన్సీ ప్రార్థన లు చేసారు. మహిళా సభ్యులందరు సంఘ సభ్యురాలు సిస్టర్ సుష్మిత ప్రశాంత్ నేత ృత్వంలో క్రైస్తవ ఆధ్యాత్మిక గీతాలను ఆలపించారు. అనంతరం సిస్టర్ మాధవి డానియల్ ధ్యాన కీర్తనలు చదివి వినిపించారు. సిస్టర్ అనిత శ్రీనివాస్ సాక్ష్యం చెప్పి దేవుని మహిమ పరిచారు. వందన సమర్పణ సిస్టర్ అమ ృత సాయిలు చేశారు. అనంతరం మహిళా సభ్యులందరు చర్చ్ పాస్టర్ రెవరెండ్ సీ హెచ్ జాన్ మోజెస్, సిస్టర్ సీ హెచ్ ప్రభావతి ల తో కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేశారు.



# కోడి గుడ్ల ధరలకు రెక్కలు

### హెూల్‌సేల్‌లో ఒక్కోటి రూ.7.30, బహిరంగ మార్కెట్‌లో రూ.8

### పౌల్ట్రీ చరిత్రలోనే ఇదే అత్యధికమంటున్న వ్యాపారులు

### ఉత్పత్తి తగ్గడం వల్లే పెరుగుతున్న రేట్లు



హైదరాబాద్, నేటి శుభోదయ ::: కోడి గుడ్డు ధరలకు రెక్కలొచ్చాయి. కొద్ది నెలల క్రితం బహిరంగ మార్కెట్‌లో రూ.5 నుంచి రూ.6 వరకు పలికిన కోడి గుడ్డు ధర ప్రస్తుతం రూ.8కు చేరింది. హెూల్‌సేల్ మార్కెట్‌లోనే ఒక్కో కోడి గుడ్డు రూ.7.30పై పలుకుతుండడం గమనార్హం. పౌల్ట్రీ రంగ చరిత్రలోనే ఇదే రికార్డు ధరని పౌల్ట్రీ రైతులు, వ్యాపారులు చెబుతున్నారు. మరోపక్క, సామాన్యులు మాత్రం గుడ్డు ధరలు విని అమ్మో అంటున్నారు. గతంలో 30 కోడిగుడ్లు రూ.160-170 వరకు విక్రయించేవారు. 10 రోజులుగా 30 కోడి గుడ్లను రూ. 210-220 వరకు హెూల్‌సెల్ మార్కెట్‌లోనే విక్రయిస్తున్నారు. నాటు కోడి గుడ్లు అయితే ఒక్కో గుడ్డును రూ.15 వరకు విక్రయిస్తున్నారు. డిమాండ్‌కు తగిన ఉత్పత్తి లేకపోవడం వల్లే కోడి గుడ్ల ధరలు పెరిగి పోతున్నాయని పౌల్ట్రీ పరిశ్రమ ప్రతినిధులు చెబుతున్నారు. గతంలో తెలుగు రాష్ట్రాల్లో కలిపి రోజుకు సుమారు 8 కోట్ల గుడ్లు ఉత్పత్తి అయ్యేవి. అయితే, కోడి గుడ్ల ఉత్పత్తికి అవసరమయ్యే దాణ, మక్కలు, చేపపొట్టు వంటి వాటి ధరలు పెరిగిపోవడంతో చాలా మంది పౌల్ట్రీ రైతులు కోళ్ల ఫారాల నిర్వహణ ఆపేశారు. దీంతో గుడ్ల ఉత్పత్తి తగ్గిపోయింది. ఒకప్పుడు ప్రతి రోజు కనీసం 20 కోట్ల గుడ్లు కోల్డ్ స్టోరేజ్‌లో నిల్వ ఉండేవని ఇప్పుడా పరిస్థితి లేదని పౌల్ట్రీ పరిశ్రమ ప్రతినిధులు చెబుతున్నారు.

**ఇదే ఆల్‌టైమ్ గరిష‘ ధర**

ప్రస్తుతం ఒక్కో కోడి గుడ్డు ధర హెూల్‌సేల్‌లోనే రూ.7.30, రిటైల్‌లో రూ.8పలుకుతోంది. పౌల్ట్రీ చరిత్రలోనే కోడిగుడ్డుకు ఇంత ధర ఎప్పుడూ లేదు. మరో రెండు నెలలు ఇదే ధర ఉంటుందని భావిస్తున్నాం.

# కొత్తపేట 4వ వార్డులో తీవ్ర నీటి ఏద్దటి

### ఇచ్చిన మాట ప్రకారం సొంత ఖర్చులతో నూతన బోర్ వేసిన వార్డు సభ్యురాలు



కేశంపేట ప్రతినిధి నేటి శుభోదయ: కేశంపేట మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలోని 4వ వార్డులో గత కొంత కాలంగా ప్రజలు తీవ్ర నీటి ఏద్దటితో బాధపడుతున్న సమయంలో ఎన్నికల ముందు వార్డ్ సభ్యురాలు పసుల స్వప్న ఇచ్చిన హామీ ప్రకారం ఆదివారం నూతన బోర్ వేపించడంతో కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు నవీన్ కుమార్, మల్లేష్ యాదవ్, జమాల్ ఖాన్, నరేష్ యాదవ్, ఉపసర్పంచ్ కర్నాటి దర్శన్, సీనియర్ నాయకులు కుంటి లక్ష్మయ్య,జగన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, బండారి దశరథ, గొడుగు క ృష?య్య, భారాస గ్రామ కమిటీ అధ్యక్షులు గణేష్ గౌడ్, వార్డు సభ్యులు అల్లే ప్రవళిక సంతోష్, చుక్క శ్రీను, కాకునూర్ క ృష?, నాయకులు పెరుమాళ్ల సతీష్, విజయ్, ఆంజనేయులు, సురేష్ గౌడ్,మండలి యాదగిరి, రమేష్, పర్వేజ్, పులి బిక్షపతి,పసుల బాలరాజ్, కుమ్మరి పర్శరాములు, బాలయ్య గౌడ్, అశ్రర్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## మేడారం తల్లులను దర్శించుకున్న శెట్టి రంగారావు కుటుంబం



మేడారం, ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్రం లోని అతి పెద్ద జాతర మన మేడారం జాతర. ఆదివాసీ ప్రాంతం ములుగు జిల్లాలో అతి పెద్ద గిరిజన పండుగ. వనదేవతలు సమ్మక్క తల్లి- సారలమ్మలను దర్శించుకున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు , అతని కుటుంబ సభ్యులు. తల్లుల గద్దెల దగ్గరకు వెళ్లి దర్శించుకున్న తరువాత మ్రొక్కులు వున్నవారు వారంతా బంగారాన్ని తూకం వేసి సమర్పించుకుంటారు. ఇది అక్కడ తరతరాలుగా నడుస్తున్న ఆనవాయితీ. దానిలో భాగంగా శెట్టి దంపతులు వెళ్లి తల్లులను దర్శించుకోవడం జరిగింది. అదే సమయంలో ఇల్లందు నియోజకవర్గం మాజీ ఎమ్ఎల్ఏ గుమ్మడి నర్సయ్య కలిశారు. గుమ్మడి నర్సయ్య ప్రజల మనిషి తనకంటూ ఇల్లు కూడా లేని నిస్వార్థ జీవి. ఐదు పర్యాయాలు గెలిచిన తన జీవిత ప్రయాణము బస్సు లోనే కొనసాగుతుంది. తన బయోపిక్ సినిమాగా తీసే తరుణంలో గుమ్మడి నర్సయ్య ను కలవడం అద ృష్టంగా వుంది అని శెట్టి ఫీలయ్యారు.



# నేడు మాక్ డ్రిల్ ను ప్రయోగాత్మకంగా, పకడ్బందీగా నిర్వహించాలి

## - అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

### మాక్ డ్రిల్ లో ఖమ్మం అర్బన్ మండలంలోని బొక్కల గడ్డ గ్రామ ప్రజల, ఖమ్మం ఆసుపత్రి గ్రౌండ్ ఫ్లోర్ రోగుల తరలింపు

### వరదలు, పరిశ్రమ ప్రమాదాల మాక్ డ్రిల్ నిర్వహణపై సమీక్షించిన అదనపు కలెక్టర్

ఖమ్మం,నేటి శుభోదయ ::: ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు వాటిని సమర్థవంతంగా ఎలా ఎదుర్కోవాలి అనే అంశాలపై నేడు (డిసెంబర్ 22న) ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జిల్లా కేంద్రంలో ప్రయోగాత్మక రీతిలో ప్రతిష్టాత్మకంగా





చేపట్టనున్న మాక్ ఎక్సర్సైజ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. వరదలు, పరిశ్రమ ప్రమాదాల మాక్ డ్రిల్ నిర్వహణపై ఆదివారం అదనపు కలెక్టర్, సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ విపత్తులు సంభవించిన సమయంలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం నివారించేందుకు చేపట్టాల్సిన తక్షణ చర్యలపై సన్నద్ధతను పెంచేందుకు వీలుగా జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ఆదేశాలనుసారం మాక్ ఎక్సర్సైజ్ నిర్వహిస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లాలోని 2 ప్రదేశాలలో మాక్ డ్రిల్ నిర్వహించడం జరుగుతుందని, ఖమ్మం బొక్కలగడ్డ ప్రాంత ప్రజలను రామ్ లీలా ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించడం, ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో గ్రౌండ్ ఫ్లోర్ పేషెంట్లను టాప్ ఫ్లోర్ కు తరలించడం మాక్ ఎక్సర్సైజ్ గా చేపట్టనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. మాక్ ఎక్సర్ సైజ్ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో లైవ్ స్ట్రీమింగ్ చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. మాక్ డ్రిల్ లో భాగంగా వరదల కారణంగా బొక్కల గడ్డ మునిగిపోతుందని ఉదయం 9 గంటలకు సమాచారం జిల్లా కంట్రోల్ రూమ్ కు అందుతుందని, ఆ సమాచారం రాగానే ఏ శాఖలను అలర్ట్ చేయాలి, క్షేత్రస్థాయిలో ఫీల్డ్ లెవెల్ సహాయం వెంటనే ఎలా అందించాలి, ప్రజలను ఎలా త్వరగా ఖాళీ చేయించాలి వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించిన అదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు. మాక్ ఎక్సర్ సైజ్ లో భాగంగా విపత్తులు సంభవించినప్పుడు అందుబాటులో ఉన్న వివిధ మాధ్యమాల ద్వారా ప్రజలను అప్రమత్తం చేయడం, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలింపు, పునరావాస కేంద్రాల ఏర్పాటు, లో లెవెల్ వంతెనలు, కాజ్ వేల గుండా రాకపోకల నిషేధం, అంబులెన్స్, లైఫ్ బోట్లు, లైఫ్ జాకెట్లు, అందుబాటులో ఉండటం, రెస్క్యూ టీం, మెడికల్ టీం ఏర్పాటు చేయాలని అన్నారు. మైక్ సెట్ లతో వరదపై అనౌన్స్ మెంట్ చేయడం, డ్రోన్స్ ద్వారా పరిశీలన, సహాయక చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టేవిధంగా మాక్ డ్రిల్ ఉండాలని అన్నారు. విపత్తుల సమయంలో స్విమ్మర్స్ వినియోగం, వ ృద్ధులను, దివ్యాంగులను వాలంటీర్ల సహాయంతో తరలిస్తున్నట్లు ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. మాక్ ఎక్సర్ సైజ్ లో భాగంగా 40 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, కొంత మంది ఎత్తైన బిల్డింగ్ లకు తరలింపు, మరికొంత మందిని పునరావాస కేంద్రం రామ్ లీలా ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసి, అక్కడ ప్రజలకు ఆహారం, త్రాగునీరు, లాకర్స్, టాయిలెట్స్ వంటి ఏర్పాట్లు చేయాలని అన్నారు. పశువుల తరలింపు గల అవకాశాలు పరిశీలించాలని అన్నారు. విపత్తుల సందర్భంగా కమ్యూనికేషన్, సెల్ ఫోన్ సిగ్నల్ కట్ అవుతుందని, ప్రత్యామ్నాయ వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు మాక్ ఎక్సర్ సైజ్ ఏర్పాట్లు చేయాలని అన్నారు. మాకు ఎక్సర్సైజ్ నిర్వహించడం వల్ల విపత్తులను ఎదుర్కొనే విషయంలో ఏ మేరకు సన్నద్ధత కలిగి ఉన్నామని విషయం వెల్లడి అవుతుందని, ఎక్కడైనా లోటు పాట్లు ఉంటే వాటిని సరి చేసుకునేందుకు అవకాశం కలుగుతుందని, దీనిని ద ృష్టిలో పెట్టుకుని సంబంధిత శాఖ అధికారులు అందరూ సమర్థవంతంగా పనిచేసి మాక్ ఎక్సర్సైజ్ ను పూర్తి స్థాయిలో విజయవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, జిల్లా అగ్నిమాపక అధికారి అజయ్ కుమార్, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. డి. రామారావు, జిల్లా నీటిపారుదల అధికారి వెంకట్రాం, పోలీసు, వైద్య, ఆరోగ్య, పశు సంవర్ధక శాఖ, విద్యుత్, మిషన్ భగీరథ, ఇరిగేషన్, పబ్లిక్ హెల్త్, డి.సి.ఎస్.ఓ, పి.డబ్ల్యు.డి., రవాణా, ఎస్డిఆర్ఎఫ్., రెవెన్యూ, డి.ఆర్.డి.ఓ., మునిసిపల్ శాఖలకు సంబంధించిన అధికారులు, మునిసిపల్ కమీషనర్, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.



### గాంధీ పేరు అంటే అంత అయిష్టమా దేశం నుండి బిజేపిని బహిష్కరించాలి ఖమ్మం డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

# బీజేపీది గాడ్సే వారసత్వం



ఖమ్మం, నేటి శుభోదయ ::: బీజేపీది గాంధీని చంపిన గాడ్సే వారసత్వమని నేడు బిజెపి ప్రభుత్వం విధానాలతో తేటతెల్లం అవుతుందని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ స్పష్టం చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం నిరసనగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు టిపిసిసి





ఆదేశానుసారం ఖమ్మం నగరంలో గాంధీ చౌక్ నందు గాంధీ విగ్రహం దగ్గర నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, శ్రేణులతో కలిసి ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ , నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి,జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ లు మాట్లాడుతూ ఈ దేశంలో బీజేపీ రాష్ట్ర ప్రభుత్వం 11 ఏళ్ల పరిపాలల్లో ఎన్నో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ పేదరికాన్ని నిర్మూలించాల్సిన ప్రభుత్వమే, పేదరికాన్ని పెంచి పోషిస్తుంది. ఆనాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఈ దేశంలో ప్రతి ఒక్కరికి మరియు ప్రతి పేదవాడికి ఉపాధి కల్పించి తద్వారా వారి జీవన శైలిని మార్చే విధంగా ఆకలి మరణాలు ఉండకూడదని ఓ బ ృహత్కర కార్యక్రమాన్ని చేపట్టి



ప్రజలకు ఉపాధిని కల్పించే ఒక చట్టాన్ని తీసుకొచ్చి ఆ పథకం పేరు మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం గా రూపొందించి ప్రజలకు అందిస్తే ఈనాడు ఆ చట్టాన్ని రద్దు చేసి రాక్షస ఆనందాన్ని పొందుతున్న ఈ బీజేపీ ప్రభుత్వం పనితీరును ఖచ్చితంగా ఎండగడతాం ప్రజల పక్షాన ప్రజా సంక్షేమ కాంగ్రెస్ పార్టీ నిరంతరం పనిచేస్తుందని ఇలాంటి ద్వంద వైఖరిని మానుకోకపోతే తగిన గుణపాఠం చెప్తావని ఈ సందర్భంగా గాంధీ విగ్రహం దగ్గర బిజెపి కేంద్ర ప్రభుత్వంపై నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. అనంతరం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, శాసనమండలి మాజీ సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వద్దేబోయిన నరసింహారావు, ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు లు మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరు మార్పు పై మోదీపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిపాటి వెంకయ్య,జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా యువజన కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వేజండ్ల సాయి కుమార్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, మొక్క శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య,కార్పొరేటర్లు దుద్దుకూరి వేంకటేశ్వరరావు,మలీదు వేంకటేశ్వరరావు,లకావత్ సైదులు నాయక్, గజ్జల లక్ష్మీ వెంకన్న,పల్లెబోయిన భారతి చంద్రం,ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తల్లాడ రమేష్,జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు



బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ,నగర ఓ బి సి సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, షేక్ రజి భాయ్, నున్నా మాధవరావు, బెడద సత్యనారాయణ,కిలారి అనిల్ కుమార్, నాళం సతీష్,షేక్ రషీద్, ఏలూరి రవికుమార్,వసీం,మహమూద్, బెజ్జం గంగాధర్, విప్లవ కుమార్,రాకేష్ , ఫజల్,వెంకట్రావు, ఫరీద్ ఖాద్రి, సందీప్, షఫీ,కే నారాయణ, బొమ్మ ఉదయ్, పండు, భూక్యా సురేష్ నాయక్, జాని,ఊరుకొండ చంద్రిక,మంగ,అన్నపూర?, సుకన్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఖమ్మం టీడీపీ కార్యాలయం వద్ద వైఎస్ఆర్ సీపీ కార్యకర్తల దుశ్చర్యలను ఖండించండి

### - కొల్లు వెంకటేశ్వరరావు



కోదాడ, నేటి శుభోదయ ::: తెలుగుదేశం పార్టీ ఖమ్మం కేంద్ర కార్యాలయం వద్ద ఆదివారం వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు నిస్సిగ్గుగా కేకలు, కేరింతలు, దూషణలతో నిస్సిగ్గుగా దుశ్చర్యలకు పాల్పడటాన్ని ప్రజాస్వామ్య వాదులందరూ ఖండించాలని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు కోరారు. రౌడీయిజమే ఆశయంగా పని చేసే వైఎస్ఆర్ సీపీ పార్టీ కార్యకర్తలు తెలంగాణాలో ఎక్కడ ఉన్నా కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. రౌడీగ్యాంగ్ లా ప్రవర్తించడమే కాక ఖమ్మం కార్యాలయం వాచ్ మన్ వ ృద్ధుడని కూడా చూడకుండా అతన్ని భయభ్రాంతులకి గురిచేసి సెల్ ఫోన్ బలవంతంగా లాక్కెళ్లడం పట్ల పోలీస్ లు కేసు నమోదు చేసి భవిష్యత్తు లో ఇలాంటి దురాగతాలకు తెగించకుండా కఠినంగా శిక్షంచాలని పోలీస్ శాఖకు విజ్ఞప్తి చేసారు.

## బాణాల లక్ష్మణ్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్, 46 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాణాల లక్ష్మణ్ ఆధ్వర్యంలో 46 వ డివిజన్ లో ఉన్న ఏకైక చర్చి లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఫాస్టర్ రాము ఆధ్వర్యంలో లో ఏసునామా కీర్తనలు,భజనలతో ప్రాంగణమంతా మార్మోగిపోయింది. అక్కడకు విచ్చేసిన భక్తులనుద్దేశించి బాణాల లక్ష్మణ్ మాట్లాడుతూ క్రైస్తవుల ఆరాధ్య దైవం ఏసు ప్రభు మీ అందరికీ మంచి ఆరోగ్యం,ఐశ్వర్యం ఇవ్వాలని ఏడు ను నమ్ముకున్న భక్తులకు ఎల్లవేళలా మేలు జరుగుతుందని, అందరినీ ఆ ప్రభువు కాపాడుకుంటారని అన్నారు. ఈ సమస్త మానవాళికి ఆ ఏసు క ృప,కరుణ ప్రసరించాలని ప్రార్థనలు చేయవలసిందిగా భక్తులకు విజ్ఞప్తి చేశారు. పాస్టర్ రాము మాట్లాడుతూ బాణాల లక్ష్మణ్ గారు ప్రతి సంవత్సరం ఈ చర్చ్ లో జరిగే వేడుకలకు క్రమం తప్పకుండా వస్తారని, తాము అడగకపోయినా తెలుసుకుని మరి సెమీ క్రిస్మస్ వేడుకలు తను నిర్వహిస్తానని చెప్పి ఏర్పాటు చేయించారని వారికి ఆ ఏసు ప్రభువు మంచి రాజకీయ భవిష్యత్తును ఇవ్వాలని ఆ ప్రభువును వేడుకున్నారు. అనంతరం అక్కడకు విచ్చేసిన భక్తులందరికీ భోజనం వడ్డించి సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు మరాటి బీరేష్, డాక్టర్ వట్టికూటి ఉమా ప్రసాద్, యువ నాయకుడు ఆరూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి బంధనాలు ఆర్థిక వందనాలు

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఆర్థిక స్తోమత ఉన్న ధనధాన్యాలు ఉన్న వృద్ధాప్యం లో తల్లి తల్లిదండ్రులను చూసుకునేందుకు వంతుల వారిగా లెక్కచేసు కుంటున్నారు. ఇది కొందరి విషయంలోని మాత్రమే అందరి తల్లిదండ్రుల విషయంలో కాదు. కొందరు తల్లిదండ్రులను వంతుల వారీగా నెలల వారీగా పంచు కుంటున్నారు. తమ పిల్లలను ప్రయోజకులుగా చేసి ఉన్నత స్థాయిలో పదవులలో నిలబెట్టిన వృద్ధాప్య దశలో వారిని సరిగ్గా చూసుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. సరి అయిన ఆరోగ్య వైద్య సదుపాయాలను కూడా చూడకుండా కష్టాలు పాలు చేస్తున్నారు. దీనికి ఎవ్వరూ అతీతులు కారు ఉన్నతులైన పేదవారైనా కొందరు తల్లిదండ్రుల పట్ల ఇదే భావాన్ని వ్యక్తపరుస్తున్నారు . కొందరు తల్లిదండ్రులు కంటికి రెప్పలా చూసుకునే వారు కూడా ఉన్నారు. ఏది ఏమైనా ఎక్కువ బంధాలు అనుబంధాలు ఆర్థిక సంబంధంతో ముడిపడి ఉన్నాయి. నేటి సమాజంలో ఉన్నప్పుడు సరిగ్గా చూడకుండా చనిపోయిన అనంతరం వారి ఆస్తులకై ఆశించే కుమారుడు, కూతుళ్లు ఉన్నారు. తీరిక లేదని పని ఒత్తిడి అని సాకుతో చూసే స్తోమత ఉన్నా వారిని వ ృద్ధ శరణాలయాలకు ఆశ్రమాలకు పంపిస్తున్నారు. ఇటీవల కాలంలో వ ృద్ధాప్యంలో తల్లిదండ్రులను చూడని వారిపై ప్రభుత్వం కూడా కఠిన చర్య తీసుకునేందుకు ముందుకు వచ్చినట్లు తెలుస్తోంది. మరి కొందరైతే తల్లిదండ్రులను ఆస్తులను లాక్కొని వారిని వీధుల పాలు చేస్తున్నారు. కొందరైతే భిక్షాటన చేస్తున్నారు. ఇది గుర్తించిన కొందరు గ్రామస్తులు వారికి అండదండలుగా నిలిచి ఆహార పానీయాలు అందించే సహ ృదయం కూడా కలిగి ఉన్నారు . ఆస్తికోసం తల్లిదండ్రులను హతమార్చే సంఘటన కూడా అడపా దడపా కనిపిస్తూనే ఉన్నాయి. వ ృద్ధాప్యంలో కష్టాలు ఎదుర్కొనే తల్లిదండ్రులు ప్రభుత్వం ఆదుకొని వారి పట్ల నిర్లక్ష్యంగా క్రూరత్వంగా ప్రవర్తించే కూతుళ్లను గాని, కొడుకులను గాని కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉంది. అప్పుడే వారిలో మార్పు వచ్చే అవకాశం ఎంతైనా ఉంది. (రఘు రామారావు, ఖమ్మం.)

# దాతల "బట్టలు" పేదలకు "పంపిణి "

## - మహాత్మాగాంధీ ఓల్డ్ క్లాత్ బ్యాంక్



ఖమ్మం, మధిర, నేటి శుభోదయ ::: ఆదివారం మధిర పట్టణంలో స్టానిక అజాద్ రోడ్ లో ప్రముఖ సంఘ సేవకుడు లంకా కొండయ్య బ ృందం నిర్వహిస్తున్న మహాత్మ గాంధీ ఓల్డ్ క్లాత్ బ్యాంక్ ద్వారా వివిధ దాతల ద్వారా సేకరించిన ఆ "పాత వస్త్రాల" ను ఆదివారం ఉదయం కొండయ్య గ ృహ ప్రాంగణంలో వివిధ పేద ప్రజలకు వితరణ చేశారు. ఈ బట్టలు అందించిన ప్రముఖ దాతలు మీడియా మిత్రులు కాకరపర్తి శ్రీనివాసరావు (ప్రజాపక్షం) స్టాఫ్ రిపోర్టర్, అర్జున్ (నవతెలంగాణ విలేకరి) ఆర్య వైశ్య కూటింభికులు ప్రకాష్ టైపు ఇనిస్టిట్యూట్ యజమాని రమేష్, పోలెపల్లి సత్యనారాయణ, తూములూరు సింధు, దెందుకూరు రైతు సోదరులు గుర్రం అరుణ వెంకట్రావు దంపతులు, నున్న లక్ష్మి, మధిర సాయి గంగా యజమాని వంకాయల పాటి నాగేశ్వరావు, రైల్వే ఉద్యోగి మధుబాబు, కెమిస్ట్రీ లెక్చరర్ ఆనంద్, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ జయదాసు. ప్రముఖ ఉపాధ్యాయ నాయకులు కొమ్ము శ్రీనివాసరావు పీహెచ్ సీ దెందుకూరు, ల్యాబ్ టెక్నీషియన్ టి ఎన్ జీ ఓ నాయకులు శ్రీనివాసరావు మధిర బ్రాహ్మణ పరిషత్ సభ్యులు రాయప్రోలు ప్రసాదరావు తదితరులు బట్టలు దానం చేశారు. వీటిని అవసరం ఉన్న నిరుపేద కుటుంబాలకు కొంతమంది యాచక వ ృత్తి చేసుకోను వారికీ ఉచితం గా అందించటం జరిగింది అని నిర్వహకులు కొండయ్య వివరించారు. దాతలకు కొండయ్య బ ృందం హ ృదయ పూర్వక క ృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లంకా సేవా ఫౌండేషన్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# జైన్ అపార్ట్‌మెంట్స్‌లో క్రిస్మస్ వేడుకలు

# 'మినీ ఇండియా' మల్కాజిగిరి

## - మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్






మల్కాజిగిరి, డిసెంబర్ 21:**(నేటి శుభోదయ):** మల్కాజిగిరిలోని జైన్ అపార్ట్‌మెంట్స్‌లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీష్ గౌడ్ పాల్గొని ప్రసంగించారు. మల్కాజిగిరి సర్వమతాల సమ్మేళనంతో 'మినీ ఇండియా'గా గుర్తింపు పొందిందని ఆయన పేర్కొన్నారు. కులాలు, మతాలు ఇంటి లోపలే పరిమితంగా ఉంచి, ఇంటి బయటకు వచ్చినప్పుడు మనమంతా భారతీయులమనే భావనతో ఐక్యతను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. యేసు క్రీస్తు జన్మ నుంచే త్యాగానికి ప్రతీకగా నిలిచారని, ప్రజల పాపాలను తొలగించేందుకు ముళ్ల కిరీటంతో సిలువను అధిరోహించిన మహనీయుడని క్రీస్తును కొనియాడారు. ప్రతి ఒక్కరిపై ప్రభువు ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. మల్కాజిగిరి పరిధిలో ఎక్కడ క్రిస్మస్ వేడుకలు జరిగినా తాను తప్పకుండా పాల్గొంటానని తెలిపారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి నియోజకవర్గ అభివ ృద్ధికి మర్రి రాజశేఖరరెడ్డి చేస్తున్న క ృషి, సాధిస్తున్న అభివ ృద్ధిని ప్రజలకు వివరించారు. ఆయన ప్రసంగానికి హాజరైన ప్రజలు చప్పట్లతో హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. వేడుకల్లో అపార్ట్‌మెంట్ వాసులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు పరస్పరం తెలియజేశారు.

## అమీన్పూర్ డివిజన్ పరిధిలోని కిష్టారెడ్డిపేట మైత్రి విల్లాస్ కాలనీలో ఆదివారం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తో కలిసి అమీన్పూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి పర్యటించారు

### డ్రైనేజీ స్ట్రీట్ లైట్లను అతి త్వరలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు



నేటి శుభోదయ: అమీన్పూర్ డివిజన్ పరిధిలోని కిష్టారెడ్డిపేట మైత్రి విల్లాస్ కాలనీలో ఆదివారం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తో కలిసి అమీన్పూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మైత్రి విల్లాస్ కాలనీలో సమస్యల పరిష్కారానికి క ృషి చేస్తానని హామీ ఇచ్చారు. డ్రైనేజీ స్ట్రీట్ లైట్లను అతి త్వరలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ, శ్రీకాంత్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కొల్లూరు యాదగిరి, జ్ఞానేశ్వర్ కాలనీ అధ్యక్షులు గోపీనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ సైద్ధాంతిక శిక్షణ అవసరం

## జనసేవా దళ్ శిక్షణను ప్రారంభించిన ఏఐవైఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు భాగం హేమంత్ రావు





ఖమ్మం, నేటి శుభోదయ ::: యువతలో శారీరక ధ ృడత్వంతో పాటు మానసిక పరివర్తన, సమాజం పట్ల అవగాహన అవసరమని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, ముఖ్య అతిథిగా హాజరైన ఇన్స్పెక్టర్ పంజాల రమేష్ జనసేవాదళ్ రాష్ట్ర కన్వీనర్ బాగం హేమంతరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు, ఏఐవైఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర ఇన్చార్జి తెలిపారు. సమకాలిన పరిస్థితులకు అనుగుణంగా రాజకీయ సైద్ధాంతిక శిక్షణ పొందాలని ఆయన సూచించారు. ఖమ్మం ఖమ్మం రూరల్ ఏదులాపురం మున్సిపల్ పరిధిలో జనసేవా దళ్ శిక్షణా శిబిరం ఆదివారం ప్రారంభమైంది. శిక్షణను బాగం హేమంతరావు ప్రారంభించారు. ముందుగా ఏఐవైఎఫ్ జెండాను ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ననాబాల రామక ృష? ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దండి సురేష్, బాగం హేమంతరావు మాట్లాడుతూ జనాభాలో సగానికి పైగా కలిగిన యువత పాలక వర్గాల తీరుతో నైరాశ్యానికి గురవుతుందన్నారు. ఉపాధి, ఉద్యోగాల కల్పనలో పాలకులు విఫలం కావడంతో యువశక్తి నిర్వీర్యమవుతుందన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో యువత చైతన్యవంతమైన ఆలోచనలతో రాజకీయాల్లోకి రావాలని వామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తులకు మద్దతుగా నిలవాల్సి ఉందన్నారు. నిరుద్యోగం పెరిగిన నేపథ్యంలో పాలకులు కర్మ సిద్ధాంతాన్ని బోధిస్తూ పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన తెలిపారు. సుదీర్ఘ కాలం పోరాటాలతో అనేక హక్కులను, సంక్షేమ పథకాలను సాధించిన భారత కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్సవ ముగింపు ఉత్సవాలను జనవరి 18న ఖమ్మంలో జరుపు కుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఐదువేల మంది యువకులకు జన సేవాదళ్ శిక్షణ ఇస్తున్నామన్నారు. శారీరకంగా ధ ృడత్వం కలిగి ఉన్నప్పుడే మానసిక పరిపక్వత లభిస్తుందని శారీరక ధ ృడత్వం కలిగి సమాజ ఉన్నతికి క ృషి చేయాలని ఆయన యువతను కోరారు. భారత కమ్యూనిస్టు పార్టీ చరిత్రను నేటి తరానికి తెలియజేస్తూ సమస్యలపై జరిగే పోరాటాలకు సంబంధించి కార్యోన్ముఖులను చేయడమే లక్ష్యంగా శతాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నామని బాగం హేమంతరావు, దండి సురేష్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మామిండ్ల శ్రీనాధ్ రెడ్డి, ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు గణపారపు ఉపేందర్, మామిదాల కిరణ్ ఏఐవైఎఫ్ మండల సహాయ కార్యదర్శి, సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకట రెడ్డి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్, సిపిఐ ఖమ్మం జిల్లా సమితి సభ్యులు వెంపటి సురేందర్, సిపిఐ రూరల్ మండల కన్వీనర్ దండి రంగారావు, సిపిఐ ఖమ్మం రూరల్ మండలం నాయకులు వెన్నం భాస్కర్, మిడకంటి పెద్ద వెంకట్ రెడ్డి, రైతు సంఘం నాయకులు మామిడి శంకర్ రెడ్డి, 31వ



డివిజన్ కార్యదర్శి దొంతగాని వెంకన్న, మండల నాయకులు గణపారపు వీరన్న, రైతు సంఘం సీనియర్ నాయకులు మామిండ్ల నిరంజన్ రెడ్డి,మండల నాయకులు పొన్నెకంటి రామక ృష? సిపిఐ సీనియర్ ఏఐవైఎఫ్ నాయకులు దొంతగాని ఉపేందర్, మండల ఏఐవైఎఫ్ సహాయ కార్యదర్శి, రెడ్డబోయిన వెంకటేష్, దండి రమేష్ ఏఐవైఎఫ్ మండల నాయకులు, మెళ్ళ చెరువు రవి,ఎఐటియుసి జిల్లా నాయకులు మెళ్ళచెరువు గురవయ్య, మేళ్ళచెరువు సాయి ఏఐవైఎఫ్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇల్లు ఒక గ్రంథాలయం కావాలి

## డాక్టర్ కాపామురళీకృష్ణ
## ఘనంగా మాదినేని సునీత జన్మదిన వేడుకలు
## పిల్లలకి ఆట వస్తువులు గోవులకు తవుడు
## గ్రంథాలయంలో రీడింగ్ ప్యాడ్స్

వైరా నేటి శుభోదయ: సమాజంలో మార్పు తీసుకురావడానికి పుస్తక పఠనం ఒక శక్తివంతమైన ఆయుధమని ప్రతి ఇల్లు ఒక గ్రంథాలయంగా మారాలని ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాప మురళీక ృష? ఆకాంక్షించారు.వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ మహిళ కోఆర్డినేటర్ శ్రీమతి మాదినేని సునీత జన్మదిన వేడుకలు వైరాలో ఘనంగా శాఖ









గ్రంథాలయంలో నిర్వహించారు పుట్టినరోజు సందరరేగా వరసిద్ధి వినాయక మందిరంలో గోవులకు తౌడును 12 వార్డులో ఉన్న అంగనవాడి కేంద్రంలో పిల్లలకి ఆట వస్తువులను శాఖ గ్రంథాలయంలో కాంపిటేటివ్ ఎగ్జామ్స్ ప్రిపేర్ అవుతున్న విద్యార్థిని విద్యార్థులకు రీడింగ్ ప్యాడ్స్ ను ఈ సందరరేగా అందించారు. ఈ సందరరేగా మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుత అధునాతన సాంకేతికత సోషల్ మీడియా యుగంలో ప్రస్తుత విద్య వ్యవస్థ కేవలం మార్కులు ర్యాంకులు చుట్టూనే తిరుగుతుందని ఇది మనిషిని సంస్కరించలేక పోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నాటితరం ఆలోచన విధానం విలువలు నేడు కల్తీ కేవలం ఉద్యోగం సంపాదన ధోరణిలో పడి మానవ జన్మ సార్థకతను మరిచిపోతున్నారని మురళీక ృష? తెలిపారు. మరల పాతకాలపు సంస్కారం మళ్లీ రావాలంటే గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రలు పుస్తకాలు చదవవలసిన వలసిన అవసరం ఉందని పేర్కొన్నారు.సోషల్ మీడియాలో ఇచ్చే సంత ృప్తి తాత్కాలికమైనదని పుస్తకాల ద్వారా లభించే జ్ఞానం మాత్రమే శాశ్వతం అని పేర్కొన్నారు. మాదినేనిసునీత తమ పుట్టినరోజున వివిధ సేవా కార్యక్రమాలు చేయటం సమాజానికి ఉపయోగపడే విధంగా గ్రంథాలయానికి చదువుకు అవసరమైన రీడింగ్ ప్యాడ్స్ ను విరాళంగా అందించిన సేవా కార్యక్రమం ఎంతో అభినందనీయమని ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంపొందించి జ్ఞాన వికాసానికి బలమైన పునాదిని వేస్తాయని మీ సేవా భావం సామజిక బాధ్యత మరెందరుకు ఆదర్శంగా నిలవాలని మీ జీవితం ఎల్లప్పుడూ ఆరోగ్యం ఆనందం విజయాలతో నిండిపోవాలని తెలిపారు అనంతరం కేక్ కటింగ్ చేసి సభ్యులందరు సునీతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జిల్లా విజన్ కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాంబాబు క్లబ్ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు లయన్స్ క్లబ్ సభ్యులు నూకల ప్రసాదరావు నూకల శ్రీనివాసరావు కొల్లా రాంబాబు మాదినేని దుర్గాప్రసాద్ రంగా సత్యనారాయణ నల్లమోతు లక్ష్మీనారాయణ మాదినేని లక్ష్మణరావు పుప్పాల అనంతరామయ్య సరిపుడి రాము గ్రంథ పాలకులు రోహిత్ తదితరులు పాల్గొన్నారు

# కుటుంబ కలహం నడుమ తల్లి-ముగ్గురు పిల్లలు అదృశ్యం



నేరెడ్ మెట్, డిసెంబర్ 21:**(నేటి శుభోదయ):** భర్తతో గొడవపడి తల్లి ముగ్గురు పిల్లలతో సహా అద ృశ్యమైన సంఘటన నేరెడ్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధి లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సత్యసాయి జిల్లా ధర్మవరం పరిధిలో మహిళతో పాటు ఆమె ముగ్గురు పిల్లలు అద ృశ్యమైన ఘటన పోలీసు వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. గోల్ల దీపా ఏ పద్మ (32), గ ృహిణి, డిసెంబర్ 1న భర్త వీరేష్‌తో జరిగిన కుటుంబ కలహం అనంతరం, మరుసటి రోజు డిసెంబర్ 2న ఇంట్లో ఎవరికీ చెప్పకుండా పిల్లలు అఖిల్ (14), చైత్రవి (5), యశ్వంత్ క ృష? (4)తో కలిసి హైదరాబాద్‌లోని సైనిక్‌పూరిలో బంధువుల ఇంటికి వచ్చినట్లు సమాచారం. అక్కడ కొన్ని రోజులు గడిపిన అనంతరం డిసెంబర్ 4న "సొంత ఊరికి వెళ్తున్నాం" అంటూ బయలుదేరిన దీపా, అప్పటి నుంచి పిల్లలతో సహా ఆచూకీ లేకుండా పోయింది. పలుమార్లు ఫోన్ ప్రయత్నాలు విఫలమవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. ఈ ఘటనపై డిసెంబర్ 20న భర్త వీరేష్ నేరెడ్ మెట్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, మహిళా-పిల్లల అద ృశ్యం కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కుటుంబ కలహ నేపథ్యం, చివరిసారిగా కనిపించిన ప్రాంతాలు, మొబైల్ కాల్ డేటా ఆధారంగా విచారణ కొనసాగుతోంది. మానవ అక్రమ రవాణా లేదా ఇతర నేర కోణాలు ఉన్నాయా అనే అంశాలపై కూడా పోలీసులు ఆరా తీస్తున్నారు. మహిళ లేదా పిల్లల గురించి ఏమైనా సమాచారం ఉన్న వారు వెంటనే పోలీసులకు తెలియజేయాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# పల్స్ పోలియో 98శాతం పూర్తి





నేటిశుభోదయ-గోకవరం: గోకవరం మండలం లోని పల్స్ పోలియో చుక్కలు 6264మంది పిల్లలకు వేసి 98శాతం పూర్తయిందని డాక్టర్ తిరన్ తెలిపారు. ఈ పల్స్ పోలియో కార్యక్రమం అన్ని గ్రామాలలోఅన్ని బూత్ లలో ని నిర్వహించారని వైద్యాధికారి డా. తిరన్, డా నిఖిత తెలిపారు.ఈ కార్యక్రమం ను మండలం లో ప్రతీ బూత్ లో రాజకీయ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొని ప్రారంభించారన్నారు.గోకవరం మండలం లోని గ్రామ పంచాయతీ ఆఫీస్ నందు సుంకర వీరబాబు పాల్గొని బూత్ ను ప్రారంభించారు. అదేవిధంగా గోకవరం లోని కొన్ని బూత్ లను గ్రామ సర్పంచ్ కొమరం శ్రావణి తెలుగుదేశం పార్టీ నాయకులు సి. హెచ్.గోపినాథ్ గుప్త,గునిపే భరత్, సి. హెచ్. సి ఆసుపత్రి అభివ ృద్ధి కమిటీ సభ్యులు రాయవరపు సి. హెచ్. సి. వైద్యురాలు పెడియాట్రిషన్ డా. ఝాన్సీ శ్రీనివాస్, పిట్టా అరుణ్, ఎ. అరుణ మండల తెలుగు యువత అధ్యక్షులు పల్లెల బాబీ పాల్గొన్నారు.అన్ని బూత్ లలో 6264 మందికి చుక్కలువేసినట్లు 98%పూర్తిగా చుక్కలు వేసికొన్నట్లు డా. తిరన్ తెలిపారు.




# ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తండ్రి స్వర్గీయ నారాయణ 20వ వర్ధంతి



ఖమ్మం, నేటి శుభోదయ ::: రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తండ్రి స్వర్గీయ నారాయణ 20వ వర్ధంతి (తద్దినం) సందరరేగా కుటుంబ సభ్యులు ఆయనకు ఘన నివాళులర్పించారు.ఈ సందరరేగా ఎంపీ రవిచంద్ర స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తిలో అన్నదమ్ములు,కుటుంబ సభ్యులతో కలిసి పూజ చేసి సుమారు 100 మంది బ్రాహ్మణులకు నిత్యావసరాలతో పాటు కొంత నగదు బహుకరించారు.పూజా కార్యక్రమం అనంతరం ఎంపీ రవిచంద్ర తన అన్నలు,తమ్ముళ్లతో కలిసి తమ వ్యవసాయ క్షేత్రంలో పిండ ప్రదానం చేశారు.ఆ తర్వాత ఎంపీ రవిచంద్ర తన చిన్నమ్మ వద్దిరాజు కమలమ్మ,అన్నలు-వదినెలు,తమ్ముళ్లు -మరదళ్లు కిషన్-శశిరేఖ, దేవేందర్ -





ఇందిర, రవిచంద్ర-విజయలక్ష్మీ,మోహన్-వాసవి, వెంకటేశ్వర్లు-పద్మ, వెంకటేశ్వర్లు (చిన్న)-ఉమా మహేశ్వరి, చెల్లెలు-బావ శీలం లక్ష్మీ-సత్యనారాయణలతో కలిసి పుణ్య దంపతులు వద్దిరాజు నారాయణ-వెంకటనర్సమ్మల స్మ ృతి వనంలో వారి విగ్రహాలకు కొబ్బరి కాయలు కొట్టి,పూలుజల్లి నైవేద్యం సమర్పించి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.వారి గత స్మ ృతులను నెమరు వేసుకున్నారు.పుణ్యదంపతులు నారాయణ-వెంకటనర్సమ్మల విగ్రహాలకు వారి కుమారుడు వద్దిరాజు శ్రీనివాస్ (గడ్డి),మనమళ్లు వద్దిరాజు నిఖిల్,వద్దిరాజు నాగరాజు, వద్దిరాజు అఖిల్,మనమరాలు-మనవడు అఖిలాండేశ్వరి-కైలాష్,సమీప బంధువులు కట్కూరి వెంకన్న అనసూర్య తదితరులు పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు.



# ఎంపీ వద్దిరాజును కలిసిన ఇనుగుర్తి మండల నూతన ప్రజా ప్రతినిధులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన పలువురు ప్రజా ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఎంపీ రవిచంద్ర తన స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తికి ఆదివారం వెళ్లిన సందరరేగా మండలంలోని చిన్న ముప్పారంలో భారీ ఓట్ల మెజారిటీతో సర్పంచుగా విజయం సాధించిన రాయిలి భవాని తన భర్త శేఖర్, వార్డు సభ్యులు పాటు కలిశారు.అలాగే,ఇనుగుర్తి ఉప సర్పంచ్ సత్తూరి యాదగిరి, పలువురు వార్డు సభ్యులు ఎంపీ రవిచంద్రను కలిసి శాలువాలతో సత్కరించారు.ఈ సందరరేగా ఎంపీ వద్దిరాజు నూతన ప్రజా ప్రతినిధులకు మిఠాయిలు పంచి శాలువాలు కప్పి సన్మానించి హ ృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



## బాల్య దశలోనే విద్యతో పాటు క్రీడలు ప్రాధాన్యమే

### గెలిచిన విజేతలకు బహుతులను అందజేసి అభినందనలు తెలిపిన డాక్టర్ గ్రీష్మ, సీఐ ఉస్మాన్ షరీఫ్





ఖమ్మం, నేటి శుభోదయ ::: బాల్య దశలోనే విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో ప్రాధాన్యమే అని ప్రముఖ గైనిక్ సర్జన్ డాక్టర్ గ్రీష్మ రఘునాధపాలెం పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఉస్మాన్ షరీఫ్, స్పందన ఇడా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఫౌండర్, అండ్ చైర్మన్ డాక్టర్ ఈడ సామ్యూల్ రెడ్డి లు అన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని స్థానిక సర్దార్ పటేల్ స్టేడియం సమీపంలో గల ఎస్ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ ప్రభుత్వ కళాశాల మైదానంలో ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం క్రికెట్ నెట్ జట్టు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తెనాలి జట్లు రెండు కేటగిరీలలో కూడా ఖమ్మం, మాలిక్ తెనాలి జట్లు స్నేహపూర్వక క్రికెట్ టోర్నమెంట్స్ లో పాల్గొన్నాయి. అండర్ 12 అండర్ 14 కేటగిరిలలో ఈ జట్లు తలపడగా అండర్ 12 విభాగంలో ఖమ్మం జట్టుపై మాలిక్ తెనాలి జట్టు విజయం సాధించగా, అండర్ 14 విభాగంలో మాలిక్ తెనాలి జట్టుపై ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం నెట్ జట్టు విజయం సాధించింది.





ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ యాంత్రిక యుగంలో క్రీడల అంశంలో శారీరక సౌష్టవాన్ని ఆరోగ్యాన్ని పెంచే విధంగా ఫిజికల్ ఫిట్నెస్ కు అనుగుణంగా క్రీడలు బాల్య దశలోనే ఎంతగానో దోహదపడతాయని వారన్నారు. శారీరక శ్రమతో కూడిన క్రీడలు చిన్నారుల ఎదుగుదలకు ఎంతో తోడ్పాడతాయని చెప్పారు. క్రీడల పట్ల ఎక్కువ మక్కువను చూపుతూ విద్యను నిర్లక్ష్యం చేయరాదని విద్యా, క్రీడలు రెండింటిని సమానంగా పరిగణిస్తూ క్రీడాకారుల తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యకు, క్రీడకు ప్రాధాన్యతను ఇస్తూ వారిని ప్రోత్సహించి నప్పుడే చిన్నారులలో దాగి ఉన్న క్రీడా ప్రతిభ, ఉన్నత చదువుల అంశంపై పట్టు సాధించే విధంగా కృషి చేయడం కూడా కీలకమైనని వారన్నారు. అనంతరం యువ క్రికెట్ అకాడమీ చైర్మెన్ మాలిక్ (తెనాలి) మాట్లాడుతూ చిన్నారులు క్రికెట్ పట్ల ఆసక్తితో పాటు క్రీడలో నైపుణ్యతను పెంపొందింప చేసుకోవాలని ఆయన కోరారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు వారు మెడల్స్, జ్ఞాపికలను అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ నిర్వాహకులు మహమ్మద్ మతిన్, పీఈటీ. ప్రేమ్ కుమార్, జర్నలిస్ట్ జానీ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్యం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది

**ఆహార అలవాట్లు, అధిక ఒత్తిడి వలనే ఆరోగ్య సమస్యలు**

**షుగర్ పేషెంట్లు తరచూ గుండె, కిడ్నీ పరీక్షలు చేయించుకోవాలి**

**నిరంతర వైద్య సేవలో వైరా బోడేపూడి వైద్య శిబిరం**

**126 నెలలుగా బోడేపూడి వైద్య శిబిరం నిర్వహణ**

**ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి, బోడేపూడి కళానిలయం కార్యదర్శి బొంతు రాంబాబు.**



వైరా నేటి శుభోదయ: ప్రజలకు ఉచితంగా వైద్యం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని ప్రముఖ ప్రజా వైద్యులు చీకటి భారవి, బోడేపూడి కళానిలయం కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. వైరా సిపిఎం కార్యాలయం బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో ప్రతి నెల మూడవ ఆదివారం నిర్వహించే బోడేపూడి వైద్య శిబిరాన్ని 126వ నెల విజయవంతంగా నిర్వహించారు. గత 10 సంవత్సరాల క్రితం నుంచి వైద్య శిబిరం ద్వారా షుగర్, బిపి, కొలెస్ట్రాల్, గ్యాస్, అల్సర్ తదితర వ్యాధులతో బాధపడుతున్న వేలాది మంది పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నారు. నెల రోజులకు సరిపడా మందులను కేవలం100 రూపాయలకే అందిస్తున్నారు. వైద్య శిబిరం పై పూర్తి నమ్మకంతో వేలాది మంది ప్రజలు సంవత్సరాల తరబడి ఉచితంగా వైద్య సేవలు పొందుతున్నారు. వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించడంలో



డాక్టర్లు, వాలంటీర్ల కృషి అభినందనీయం. ఆదివారం ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు, డాక్టర్ జట్ల రంగారావు గుర్రం రమణారెడ్డి బృందం ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ చీకటి భారవి, బొంతు రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు వలన ప్రజలకు ఉచితంగా వైద్యం లభించడం లేదని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పోరేట్ ఆసుపత్రులను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ వైద్య రంగాన్ని, ప్రభుత్వ ఆసుపత్రులను నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. నేడు దేశంలో లక్షలాదిమంది పేద ప్రజలు సరైన వైద్యం అందక చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ వైద్య రంగానికి అధికంగా నిధులు కేటాయించాలని కోరారు. ప్రజలు తమ ఆరోగ్యం పట్ల సరైన అవగాహన కలిగి ఉండాలని, ఆధునిక ఆహార అలవాట్లు, నిత్యజీవితంలో ఎదుర్కొంటున్న ఒత్తిడి వలన అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, ఆదునిక కార్పొరేట్ కాలంలో మనిషి జీవన ప్రమాణ కాలం తగ్గుతుందని అన్నారు. ప్రతి రోజూ వ్యాయామం చేయాలని, సరైన పౌష్టికాహారం తీసుకోవాలని, షుగర్, బిపి మందులు దీరకాలంగా వాడే వారు గుండె, కిడ్నీ, న్యూరో సంబంధించిన పరీక్షలు తరచూ చేయించుకోవాలని సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోడేపూడి వైద్య శిబిరం బాధ్యులు సుంకర సుధాకర్, వాలంటీర్లు గుడిమెట్ల మోహన్ రావు, బొంతు సమత, అనుమోలు రామారావు, మాదినేని రజిని, మల్లెంపాటి ప్రసాదరావు, కంభంపాటి సత్యనారాయణ, ఐలూరి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇదేళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలి

### రాష్ట్ర గౌడ వెలేూరే అండ్ డెవలప్మెంట్కార్పొరేషన్ డైరెక్టర్ శివరామప్రసాద్ గౌడ్



తాడిగడప, డిసెంబర్ 21 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ఐదు సంవత్సరాల లోపు గల చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని రాష్ట్ర గౌడ వెలేూరే అండ్ డెవలేప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామప్రసాద్ గౌడ్ అన్నారు.ఆదివారం తాడిగడప మున్సిపాలిటీ పరిధిలోని యనమలకుదురు లోని సంజీవయ్య, భగత్ సింగ్ నగర్ల లో నిర్వహించిన పల్సపోలియో కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆరోగ్యశాఖ ఏర్పాటు చేసిందని, ఐదేళ్లలోపు వయసున్న చిన్నారులకు రెండు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. పల్స్ పోలియో కార్యక్రమం పర్యవేక్షణ కోసం అన్ని జిల్లాలకు నోడల్ ఆఫీసర్లు కూడా ప్రభుత్వ నియమించిందన్నారు. ఆదివారం వేయించుకొని చిన్నారులకు ఈనెల 22, 23వ తేదీల్లో కూడా ఇంటింటికి వెళ్లి అధికారులు పోలియో చుక్కలు వేసేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారన్నారు.పోలియో చుక్కలు వేయించుకుంటం వల్లన చిన్నారుల ఆరోగ్యంగా ఉంటారని, ఎటువంటి అనారోగ్య ఇబ్బందులు తలెత్తవని తప్పనిసరిగా తల్లిదండ్రులు చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పల్స్ పోలియో కార్యక్రమం వినియోగించుకోవాలని కోరారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా ఉండాలనే చంద్రబాబు ఆశయాలకు మనమందరం సహకరించాలని అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అన్న పెద్దల సామెతను ఆచరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాడిశెట్టి వీరాస్వామి, బేతపూడి నాగమణి, బాణావత్ విజయ్,రామాను యువరాజు,చిరావురి శేషు,బుంగ బాలస్వామి,తాడిశెట్టి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు నిరసనగా ధర్నా

**గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరు తొలగించడంపై మండిపడ్డ కాంగ్రెస్ నాయకులు**

**నరేంద్ర మోడి ఓంటెద్దు పోకడ పోతున్నారు**

**మోడీకి ప్రజలు త్వరలో బుద్ది చెప్పుతారు**

**దేశం కోసం మహాత్మా గాంధీ చేసిన పోరాటం గుర్తుంచుకోవాలి**

**మహాత్మా గాంధీ దేశం కోసం ఎన్నో పోరాటాలు చేశారు**

**గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరు ఉండాలని కోరుతూ నిరసన**



ములకలపల్లి, నేటి శుభోదయ ::: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరు తొలగించడంపై బిజెపి కి వ్యతిరేకంగా ములకలపల్లి సెంటర్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న పిలుపుమేరకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆదేశాలతోములకలపల్లి సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో రాస్తారోకో,ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బత్తుల అంజి మాట్లాడుతూ...... ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన స్వాతంత్రం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన బ్బాపూజి మహాత్మా గాంధీ పేరుతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మోడీ ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరును పార్లమెంటులో తొలగించి, బిల్లు ప్రవేశ పెట్టినందుకు నిరసనగా ములకలపల్లి సెంటర్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలతో భారీ ఎత్తున రాస్తారోకో ధర్నా నిర్వహించడం జరిగిందని తెలిపారు. మోడీ అభివృద్ధి సంక్షేమ పథకాలు చేయడం



చేతకాక ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా పరిపాలన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధానాలకు స్వస్తి పలికి "జై బాపూజీ జయరాం జీ "అనే పేరును తొలగించి పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లుని తక్షణమే విరమించుకొని, పాత పద్ధతిలోనే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును కొనసాగించాలని కోరారు. లేదంటే రాబోయే రోజుల్లో మోడీ ప్రభుత్వ విధానాలకు దేశ ప్రజలు గట్టిగా బుద్ధి చెబుతారనిఅన్నారు ఈ కార్యక్రమంలో ములకలపల్లి సర్పంచ్ కోర్స్ చంద్రలేఖ జగన్నాధపురం సర్పంచ్ కుంజా వినోద్ పొగళ్ల పల్లి సర్పంచ్ మడకం రవి వల్లెపు మహేష్ గాడి తిరుపతిరెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనితి సత్యనారాయణ శనగపాటి రవి పువ్వుల మంగపతి కే ఆదిత్య పాలకుర్తి సుమిత్ బుల్లబ్బాయి కొప్పుల రాంబాబు మడకం శ్రీను రాకేష్ వార్డు మెంబర్లు మరియు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు , అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు తమ చిన్నారులకు తప్పని సరిగా పోలియో చుక్కలు వేయించాలి

### పులిగడ్డ సర్పంచ్ దాసరి విహాయకుమార్



అవనిగడ్డ, డిసెంబర్ 21 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): తల్లిదండ్రులు తమ చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయకుమార్ కోరారు. ఆదివారం పులిగడ్డ గ్రామపంచాయతీ పరిధిలో పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు, ఐదేళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించకపోతే చిన్నారులు వివిధ రుగ్మతల బారిన పడతారని పేర్కొన్నారు.క్రాంనం తప్పకుండా తల్లిదండ్రులు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి చిన్నారులు చిరునవ్వుతో ఉండేవిధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు కలసి పిల్లలకు పోలియో డ్రాప్స్ వేసి, ప్రతి తల్లిదండ్రులు పిల్లలకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ డిపార్ట్మెంట్ పుష్ప దీవెన, ఆశ వర్కర్ నిర్మల,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆత్మీయ సమ్మేళనం





ఖమ్మం, నేటి శుభోదయ ::: ఆత్మీయ సమ్మేళనాలతో అనుబంధ బాంధవ్యాలతోపాటు మానసిక ఆరోగ్యం పెరుగుతుందని పూర్వ విద్యార్థి మెదక్ జిల్లా డీఎంహెచ్ఓ శ్రీరాములు పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మం పట్టణంలోని పి ఆర్ టి యు భవనంలో 1983- 84 బ్యాచ్ టిటిసి పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 20 సంవత్సరాల ప్రాయంలో టిటిసి కోర్సు పూర్తి చేసి నాలుగు దశాబ్దాల అనంతరం తిరిగి ఆత్మీయ సమ్మేళనంలో ఒకరికొకరు పాత జ్ఞాపకాలు గుర్తుకు తెచ్చుకోవడం సంతోషంగా ఉందన్నారు. జీవితంలో చివరికి మిగిలేవి గత స్మృతులు చేసిన మంచి పనులేనని ఆయన పేర్కొన్నారు. ఈ సందరరేగా పదోన్నతులు పొంది రిటైర్ అయిన పూర్వ విద్యార్థులను శాలువాలతో సత్కరించారు. సమ్మేళనాన్ని విజయవంతం చేసిన ఖమ్మం ప్రాంతానికి చెందిన పూర్వ విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ సమయంలో నిర్వాకులుసీతారామయ్య, వి వెంకటేశ్వరరావు, ఆర్ రమాదేవి, డి రమాదేవి, ఆర్ రమాదేవి, ఎన్ ఉమా, సైదయ్య, ఎం వెంకటేశ్వరరావు, నరసింహమూర్తి, బాల నారాయణ, నవీన్, హరి, కిషన్ రావు, సమ్మిరెడ్డి, అప్పారావు, బొల్లు నాగేశ్వరరావు, చేరాలు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకార మహెూత్సవ ఆహ్వానం

**జగన్నాధపురం గ్రామ పంచాయతీ ఆఫీసులో**

**జగన్నాధపురం గ్రామ ప్రజానీకం అందరూ ఆహ్వానీతులే**

**నా గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరు రావాలని కోరుతున్నాను**



ములకలపల్లి, నేటి శుభోదయ ::: ములకలపల్లి మండలంలోని జగన్నాధపురం గ్రామ పంచాయితీ ప్రజలందరికీ నమస్కారం. నేను మీ కుంజా వినోద్ గ్రామ పంచాయితీ ప్రథమ పౌరుడిగా నాకు అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. తేదీ 22-12-2025న సోమవారం ఉదయం 11.30 గంటలకు జగన్నాధపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయితీ ప్రథమ పౌరుడిగా ప్రమాణ స్వీకారం చేస్తున్నాను . ప్రియతమ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ/ సీతక్క, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మరియు జిల్లా మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గ ఎమ్మెల్యే ఆదినారాయణ సారధ్యంలో మన పంచాయతీని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని అలాగే నాపై నమ్మకంతో నన్ను సర్పంచ్ గా గెలిపించిన ప్రజల సమస్యల పరిష్కారం, గ్రామ పంచాయితీని అభివృద్ధి చేయటానికి నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఈరోజు జరగ బోయే ప్రమాణ స్వీకార మహెూత్సవానికి పంచాయితీ ప్రజలు, గ్రామ పెద్దలు, అన్ని పార్టీల నేతలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేసి నన్ను ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను.

## మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ని కలిసిన వెంకటపూర్ గ్రామ సర్పంచ్,నాయకులు



నేటిశుభోదయ:తలకొండపల్లి : కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన వెంకటాపూర్ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ బుజరి పుష్పమ్మ,అంజన్ రెడ్డి,నాయకులు,స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచిన వారిని మరియు వార్డు సభ్యులని గ్రామ పెద్దలను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్.మాట్లాడుతూ వెంకటాపూర్ గ్రామపంచాయతీ అభివృద్ధికి నా సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని, ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం హామీలను నెరవేర్చి రాష్ట్రంలోని ఉత్తమ గ్రామ పంచాయతీగా వెంకటపూర్ ను నిలబెట్టాలని, జైపాల్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సి ఎల్.శ్రీనివాస్ యాదవ్,లక్ష్మీనారాయణ గౌడ్,అంజనేయులు గౌడ్, మాజీ సర్పంచ్ వెంకటయ్య యాదవ్,తదితరులు పాల్గొనడం జరిగింది.

## పల్స్ పోలియో కేంద్రం ప్రారంభించినలియాగంటి..



మాచర్ల: ఆర్ సి ఇంచార్జ్ డిసెంబర్ 21 బీనేటి శుభోదయ: నేడు ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని మాచర్ల టౌన్ నందు ప్రారంభించి, చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు...ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు ప్రతి ఒక్క చిన్నారి పోలియో చుక్కలు వేయించుకోవాలని, రెండు పోలియో చుక్కలు అంగ వైకల్యాన్ని నివారిస్తుందని, ఈ రెండు చుక్కలు బిడ్డని పోలియోనుండి రక్షిస్తుందని తెలియజేశారు...ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు బండ్ల బ్రహ్మంగారు,చందు గౌడ్ గారు, మరియు పట్టణ ప్రధాన కార్యదర్శి బండ్ల శ్రీను గారు , ఆరోగ్య సిబ్బంది రాయపాటి రాజకుమారి గారు, హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాస్ రావు గారు కుమారి గారు తదితరులు పాల్గొన్నారు...



## చిన్నారుల ఆయువు పల్స్ పోలియో..!

### ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



వెల్దుర్తి : ఆర్ సి ఇన్చార్జి డిసెంబర్21 నేటి శుభోదయ: ప్రాణాంతకమైన పోలియోను పారదోలి, చిన్నారుల ఆయువుకు పల్స్ పోలియో ఆరోగ్యప్రధాయనిగా మారిందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి చెప్పారు. ఆదివారం మండలంలోని వెల్దుర్తి, ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో శిబిరాలను సందర్శించి, పిల్లలకు పోలియో వాక్సిన్ చుక్కలను అందజేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.., సమాజంలో పోలియో మహమ్మారి నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో కృషి చేస్తున్నాయని వివరించారు. పోలియో వంటి రుగ్మతలపై ఉద్యమించడం వంటి చర్యలు మంచి ఫలితాలను ఇస్తోందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రమాణ స్వీకార మహోత్సవ ఆహ్వానం

## ముల‌కలపల్లి గ్రామ పంచాయతీ ఆఫీసులో

## ములకలపల్లి గ్రామ ప్రజానీకం అందరూ ఆహ్వానీతులే

## నా గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరు రావాలని కోరుతున్నాను



ములకలపల్లి, నేటి శుభోదయ ::: ములకలపల్లి మండలంలోని ములకలపల్లి గ్రామ పంచాయితీ ప్రజలందరికీ నమస్కారం. నేను మీ కుర్స చంద్రలేఖ గ్రామ పంచాయితీ ప్రధమ పవని రాలిగాగా నాకు అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. తేదీ 22-12-2025న సోమవారం ఉదయం 10.30 గంటలకు ములకలపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయితీ ప్రధమ పౌరుడిగా ప్రమాణ స్వీకారం చేస్తున్నాను . ప్రియతమ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ/ సీతక్క, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మరియు జిల్లా మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గ ఎమ్మెల్యే ఆదినారాయణ సారధ్యంలో మన పంచాయతీని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని అలాగే నాపై నమ్మకంతో నన్ను సర్పంచ్ గా గెలిపించిన ప్రజల సమస్యల పరిష్కారం, గ్రామ పంచాయితీని అభివృద్ధి చేయటానికి నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఈరోజు జరగ బోయే ప్రమాణ స్వీకార మహోత్సవానికి పంచాయితీ ప్రజలు, గ్రామ పెద్దలు, అన్ని పార్టీల నేతలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేసి నన్ను ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను.

# 24 న పండుగ వాతావరణంలో అభివృద్ధి పనులు..!

## రూ.26 కోట్లతో ప్రగతి శ్రీకారం..!



మాచర్ల: మాచర్ల ఆర్ సి ఇన్చార్జి డిసెంబర్21బీనేటి శుభోదయ: ఈ నెల 24న మాచర్ల నియోజకవర్గంలో పండుగ వాతావరణంలో పెద్దఎత్తున పలు అభివృద్ధి కార్యక్రమాలు పట్టలెక్కనున్నాయని శాసన సభ్యులు వారి కార్యాలయం ఆదివారం ఓ ప్రకటనలో తెలిపింది. దాదాపు రూ. 26.48 కోట్ల నిధులతో నిర్మాణాలకు సిద్ధమైనా.., సిద్దంగా ఉన్న పలు పనులకు నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, స్థానిక ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డిలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని పేర్కొంది.

### అభివృద్ధి పనులకు సంబంధించిన శంకుస్థాపనలు..

రెంటచింతల మండల కేంద్రంలో ఈ నెల 24న రూ. 4 .23 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న గిరిజన సంక్షేమ పాఠశాల నిర్మాణ పనులకు, మాచర్ల పట్టణ పరిధిలో పిడబ్యాడి కాలనీ నందు రూ. 1.80 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న గిరిజన సంక్షేమ బాలిక వసతి గృహ నిర్మాణ పనులకు, మాచర్ల మున్సిపల్ పరిధిలో రూ. 7.45 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న వివిధ అభివృద్ధి పనులకు, టిడ్కో ఇళ్ల వద్ద రూ. 2.80 కోట్లతో నూతన నిర్మిస్తున్న ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు, కొత్తపల్లి జంక్షన్ వద్ద రూ. 5 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న కొత్తపల్లి - విజయపూరిసౌత్ పోవు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, అలానే మాచర్ల మండలం పరిధిలో 7వ మైల్ వద్దనున్న గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహంలో రూ. 20 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న మరుగు దొడ్ల నిర్మాణ పనులకు ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి భూమిపూజ నిర్వహించి, శంకుస్థాపనలు చేస్తారని తెలిపింది. అలానే విజయపూరిసౌత్ నందు రూ. 5 కోట్లతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు, బీటీ రోడ్లను వారు ప్రారంభిస్తారని ప్రకటనలో వెల్లడించింది.

# పాలకులు, అధికారుల అండ దండలతోనే భూ కబ్జా

## ఎంత చెప్పిన చలనం లేని అధికారులు : సిపిఐ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో 58వ డివిజన్ దాన్వాయిగూడెం పార్క్ నుండి మున్నేరు వరకు వాటర్ ఫిల్టర్ బెడ్స్ గుట్టతో సహా తవ్వి భూ ఖాబ్జా చేస్తున్నారని భూమి అంత కరకట్ట వరకు ఇష్ట రాజ్యాంగ మట్టిపోసి ప్లాట్లు చేస్తున్నారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సలాం తీవ్రంగా విమర్శించారు. ఆదివారం సిపిఐ ప్రతినిధి బృందం ఆ ప్రాంతాన్ని సందర్శించింది. ఈ సందర్భంగా సలాం మాట్లాడుతూ ఇప్పటికె అనేక సార్లు మున్సిపాల్టీ అధికారులకు రెవిన్యూ అధికారులకు దృష్టికి తీస్కోపోవటం జరిగింది. అయినా చలనం లేదని చట్టం కింద దరఖాస్తులు చేసినం అని పూర్తిగా అధికారులు, పాలకులు కలిసి కబ్జా దారులకు వంటబాడుతున్నారని తీవ్రంగా విమర్శించారు. ఇంత వరకు ఖమ్మం నడిబొడ్డులో దర్జాగా ఖాబ్జాలుకు గురి అయితఉంటే ప్రజాప్రతినిధిలు అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన భూమి, రెవెన్యూ భూమిలైనప్పటి కి అధికారులు ఎందుకు స్పందించటం లేదని విచ్చల విడిగా కబ్జా అయితున్నాయని ఎవరి పాత్ర ఎంత ఉందో తెల్పాలని మంత్రులు ఉండి కూడ పట్టించుకోపోవటం సిగ్గు చేటు విషయం అని నీరుపెదలైన పేదలకు గుడిసెలు వేపిస్తామని హేచ్చరించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సలాం, యానాలి సాంబశివ రెడ్డి, త్రీ టౌన్ ఏరియా కార్యదర్శి నూనె శేశిధర్, జ్వల నర్సింహారావు, ఎస్ కే చానా, ముజ్జామ్మిల్, దుర్గానాధ్, రెహమాన్ తదితరులు హేచ్చరించారు.





# రెండు చుక్కల వాక్సిన్ తో ఆరోగ్యకరమైన జీవితం..!

## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి





మాచర్ల: ఆర్ సి ఇంచార్జ్ డిసెంబర్ 21బీ నేటి శుభోదయ: రెండు చుక్కల పోలియో నివారణ వాక్సిన్ తో చిన్నారులకు ఆరోగ్యకరమైన జీవితం ప్రసాదించవచ్చునని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. ఆదివారం పట్టణంలోని గౌడ కాలనీలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఏర్పాటు చేసిన పల్స్ పోలియో శిబిరాన్ని ఆయన సందర్శించారు. అక్కడ అందుతున్న వాక్సినేషన్ తీరును పరిశీలించి, చిన్నారులకు పోలియో చుక్కలను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.., పోలియో ఒక తరాన్ని శారీరకంగా కుంగదీసిందన్నారు. ప్రపంచ స్థాయిలో వాక్సినేషన్ అందుబాటులోకి వచ్చిన తరవాత ఈ వ్యాధిని సమగ్రంగా నివారించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్యారోగ్య సిబ్బంది, మున్సిపల్ అధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజా విశ్వాసాన్ని చూరగొనాలి

## సిపిఎం పార్టీ నుండి గెలిచిన సర్పంచ్,ఉప సర్పంచ్ ల అభినందన కార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని

ఖమ్మం, నేటి శుభోదయ ::: గ్రామాలలో నూతనంగా గెలిచిన సర్పంచ్ లు,ఉప సర్పంచులు వార్డు సభ్యులు ప్రజా సమస్యలు పరిష్కరించి,ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం సర్పంచ్ లు,ఉప సర్పంచులు వార్డు సభ్యులకు సూచించారు. ఖమ్మం సుందరయ్య భవనంలో జరిగిన నూతనంగా ఎన్నికైన సిపిఎం ప్రజాప్రతినిధులకు సన్మానం చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన గ్రామాల సీపీఎం ప్రజా ప్రతినిధులు, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేసి ప్రజల విశ్వాసాన్ని చురగొనాలని సూచించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాలకు విడుదల చేయాల్సిన నిధుల విషయంలో రాజి లేని పోరాటాలు నిర్వహించి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో అట్టడుగు పేదలను గుర్తించి అందరికీ సమన్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.ఎంతో విశ్వాసంతో ఓట్లు వేసిన ప్రజల నమ్మకాన్ని వొమ్ము చేయకుండా ప్రజల హక్కులను కాపాడడంలో రాజీ లేని ఉద్యమాలు చేయాలని సూచించారు.గెలిచిన ఓడిన ప్రజల మధ్య ఉండి ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాల అభివృద్ధి కోసం పోరాడాలని సూచించారు. భూస్వామ్య భావజాలం, ఆధిపత్య దొరణులతో ప్రజల మధ్య విద్వేష కులం, మతం ప్రాంతం పేర ఎన్ని అడ్డంకులు సృష్టించిన,ప్రజలను సంఘటితం చేసి స్వేచ్ఛయుత ప్రజాస్వామ్యనికి పునాదులు వేసిన చరిత్ర సీపీఎందే అని అన్నారు. ఏకగ్రీవాల పేరుతో ప్రజాస్వామ్యాన్ని అపసహ్యం చేస్తున్న తరుణంలో సీపీఎం పోటీలో ఉండటమే కాకుండా, పోటీకి సిద్ధంగా ఉండే వారికి సైతం మద్దతుగా నిలిచారని అన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి. సుదర్శన్ రావు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రధాన బూర్జువా పార్టీలు విచ్చలవిడిగా డబ్బు, మద్యం పంపిణి చేసినా ప్రజలు సీపీఎం చేస్తున్న పోరాటాలను చూసి ఆదరించారని అన్నారు. జిల్లాలో అధికంగా ఎన్నికైన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులలో అధికంగా యువత ఉండటం మంచి పరిణామమని, ప్రజా సమస్యలపై అంకిత భావంతో పనిచేసి ప్రజా అభిమానం చూరగొనాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు ఎలా ఉండాలో సిపిఎం పార్టీ ప్రజా ప్రతినిధులను చూసే విధంగా సర్పంచులు ఉప సర్పంచ్లు పనిచేయాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర్ రావు మాట్లాడుతూ జిల్లా పరిధిలో సిపిఎం పార్టీ బలపరిచిన అభ్యర్థులు పోటీ చేయగా 26 సర్పంచ్లు,36 ఉపసర్పంచ్లు,400 పైగా వార్డులలో గెలుపొందారని, తెలిపారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులు ఉప సర్పంచ్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్, కళ్యాణ వెంకటేశ్వరరావు వై విక్రం, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు భూక్య వీరభద్రం, మాదినేని రమేష్ ఎర్ర శ్రీనివాసరావు బండి పద్మ,మెరుగు సత్యనారాయణ మడిపల్లి గోపాల్ రావు,జిల్లా కమిటీ సభ్యులు ఎస్ కే బషీరుద్దీన్, నంద్ర ప్రసాద్ సుదర్శన్‌రెడ్డి,తాళ్ళపల్లికృష్ణ నాయకులు తదితరులు హాజరయ్యారు.









# మానవత్వం పరిమళించే సర్పంచ్ కి స్వాగతం

## ఐలాపురం గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన పిరాల సురేష్ కి శుభాకాంక్షలు తెలిపిన కొండూరి కోటి బాబు.





సాధనాల వీరేంద్ర నేటి శుభోదయ ములుగు జిల్లా,డిసెంబర్ 21, 2025. : ఏ రాజకీయ పార్టీ బలం లేకుండా మంచితనం నిజాయితీ కలిగిన వ్యక్తులు ఉంటే వారికి పట్టం కడతామంటూ ఐలాపురం గ్రామస్తులు బలపరిచి ఓటేసి గెలిపించుకున్న పేరాల సురేష్ సర్పంచ్ గా నేడు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని ఐలాపురం ఓ మారుమూల గిరిజన పల్లెటూరు. ఈ గ్రామం ఏర్పడిన దగ్గర్నుంచి ఎంతోమంది సర్పంచులు మారినా, అభివృద్ధి పనులు అంతంత మాత్రమే జరిగినా వారికున్న ప్రధాన సమస్య గ్రామానికి రవాణా సౌకర్యానికి ఆటంకంగా మారిన పక్కా రోడ్డు నిర్మాణం. ఈరోజుకి ఐలాపురం వెళ్లాలంటే మట్టిరోడ్డే దిక్కు గుంతలమయమైన ఈ రోడ్డుపై ప్రయాణం అంటే ఓ పెద్ద ప్రసహనమే. వర్షాకాలం వచ్చిందంటే వరదల మూలంగా రాకపోకలు బంద్ అయిన సందరాలేన్నో. విద్యావంతుడు నిస్వార్ధపరుడు కలుపుగోలుతనం కలిగిన వ్యక్తిగా. గత కొంతకాలంగా పొదుపు సంఘాలతో పని చేస్తూ తన నాయకత్వ పఠిమతో తన గ్రామస్తుల అభిమానాన్ని చూరగొని, తన గ్రామస్తుల ప్రోద్బలంతో ఆఖరి నిమిషంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయడం జరిగింది. అభిమానమే పెట్టుబడిగా డబ్బు మద్యం లాంటి ప్రలోభాలకు తావివ్వకుండా రాజకీయ పార్టీలు బలపరిచిన అభ్యర్థులను కాకుండా, స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన పిరాల.సురేష్ కు పట్టం కట్టిన ఐలాపురం గ్రామస్తులు అభినందనీయులు. మండల స్థాయిలను జిల్లా స్థాయిలను తనకున్న పలుకుబడి, పరిచయాలతో పాటు స్థానిక నాయకులు, తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అండదండలతో గ్రామంలోని సమస్యల పరిష్కారానికి పనిచేస్తానని ఈ రోజు ఐలాపూర్ గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేయబోతున్న పిరాల సురేష్ తన మనోగతాన్ని వెల్లడించారు.గ్రామంలోని సమస్యల పరిష్కారానికి ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న గ్రామస్తుల కలలు ఫలించి. నూతన సర్పంచిగా వీధులు నిర్వహించబోతున్న పిరాల సురేష్ కు గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.

# పర్యాటక ప్రదేశాలకు చేయూత నిస్తాం

## - మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆదేశాల మేరకు ఖమ్మం నగర అభివృద్ధి దిశగా మరో కీలక అడుగు పడింది. ఖమ్మం నగరంలో సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షిస్తూ, సంప్రదాయ కళలకు ప్రోత్సాహం కల్పించేందుకు శిల్ప రామం నిర్మాణం చేపట్టాలని నిర్ణయించగా, ఇందుకోసం ప్రభుత్వం 5.04 ఎకరాల ప్రభుత్వ భూమిని ఖానాపురం హవేలీ రెవిన్యూ గ్రామ సర్వే నెం.94, 234 ఖమ్మం అర్బన్ మండలం నందు కేటాయించింది. శిల్ప రామం నిర్మాణం ద్వారా స్థానిక కళాకారులు, శిల్పులు, హస్తకళాకారులకు ఒక శాశ్వత వేదిక లభించనుంది. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల ప్రజలకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయ కళలు, జానపద కళారూపాలు దగ్గరయ్యేలా ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకోనుంది. ఈ కేంద్రం ద్వారా పర్యాటకాన్ని అభివృద్ధి చేయడంతో పాటు, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో శిల్ప రామం ప్రాంగణానికి ఆకర్షణీయంగా, సంప్రదాయ శిల్ప కళా విలువలను ప్రతిబింబించేలా ముఖ ద్వారం నమూనా చిత్రం (ఎంట్రెన్స్ గేట్ డిజైన్)ను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశాలు జారీ చేశారు. ప్రతిపాదిత ముఖ ద్వారం తెలంగాణ కళా సంప్రదాయాలకు అద్దం పడేలా, ఆధునిక సౌకర్యాలు, సౌందర్యాన్ని సమన్వయం చేస్తూ రూపకల్పన చేయాలని సూచించారు. భూమి కేటాయింపు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని, శిల్ప రామం నిర్మాణానికి సంబంధించిన డిజైన్‌లు, అంచనాలు, టైమ్‌లైన్‌లను సిద్ధం చేసి త్వరలోనే పనులు ప్రారంభించాలనేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఖమ్మం నగరం రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలో కూడా ఒక సాంస్కృతిక కేంద్రంగా గుర్తింపు పొందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఖమ్మం నగర ప్రజలు, కళాకారులు, సాంస్కృతిక వర్గాలు ఈ నిర?యాన్ని హర్షిస్తూ, శిల్ప రామం త్వరితగతిన పూర్తై ప్రజలకు అందుబాటులోకి రావాలని కోరుకుంటున్నారు.

## ఉత్తమ ఇంఫ్యాక్ట్ ఇంటర్నేషనల్ ట్రైనర్ గా కడుపు మల్లయ్య, రియాజ్ ద్దీన్

## సత్కరించిన చైర్మన్ గంప నాగేశ్వరరావు ,రాజ్ కుమార్ -ఇంటికోక్క స్పీకర్



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): ఇంఫ్యాక్ట్ ఇంటర్నేషనల్ ట్రైనర్ గా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండల పరిధిలోని కాకునూరు గ్రామానికి చెందిన కడుపు మల్లయ్య, ఎండి రియాజ్ ద్దీన్ ఎంపిక అయ్యారు. సికింద్రాబాద్ లో ఇంఫ్యాక్ట్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఆదివారం(స్టేజ్ పై నిలబడి ప్రసంగం చేసే నైపుణ్యం) వ్యక్తిత్వ వికాస కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండి శిక్షణ పొందిన 22 మంది హాజరయ్యారు.అందులో తెలంగాణ రాష్ట్రం నుండి ప్రతిభను కనబరిచిన కడుపు మల్లయ్య, ఎండి రియాజ్ ద్దీన్ ను ఇంఫ్యాక్ట్ ఇంటర్నేషనల్ ట్రైనర్ గా ఎంపిక చేసినట్లు ఇరువురు తెలిపారు. ఈసందరరేగా ఇంఫ్యాక్ట్ చైర్మన్ గంప నాగేశ్వరరావు కడుపు మల్లయ్య, ఎండి రియాజ్ ద్దీన్ ను అభినందించారు. ఈకార్యక్రమంలో ఇంఫ్యాక్ట్ ఇంటర్నేషనల్ ఆది గ్రూప్ ఆదినారాయణ రెడ్డి,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణలో యూరియా పంపిణీ కి కొత్త డిజిటల్ నిబంధనలు



వైరా నేటి శుభోదయ: రాష్ట్రంలో యూరియా పంపిణీ మరింత పారదర్శకంగా.. నియంత్రితంగా ని ర్వహించేందుకు ప్రభుత్వం కీలక నిర?యం తీసుకుంది.యూరియా బుకింగ్ కోసం రూపొందించిన ఫెర్టిలైజర్ యాప్ ను( నేడు) 22వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనున్నారు.ఈ యాప్ ద్వారా రైతులు ముందుగా బుకింగ్ చేసుకుంటేనే యూరియా బస్తాలు పొందే అవకాశం ఉంటుంది.అక్ర మ నిలవలు..బ్లాక్ మార్కెట్ ను అడ్డుకోవడం..నిజమైన రైతులకు ఎరువులు సకాలంలో అందేలా చేయడం ఈ విధానానికి ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పే రుకుంది.24 గంటలు నిబంధన..ఆలస్యం అయితే పరిమితులు యాప్ లో యూరియా బుక్ చేసుకున్న తర్వాత 24 గంటల్లోగా సంబంధిత డీలర్ వద్ద కు వెళ్లి బస్తాలు తీసుకోవాల్సి ఉంటుంది.నిరీ?త సమయములోగా వెళ్లకపో తే..అదే బుకింగ్ రద్దు అయినట్లుగా పరిగణించి మళ్లీ 15 రోజుల వరకు కొ త్తగా బుక్ చేసుకునే అవకాశం ఉండదు.అయితే రైతులు బుకింగ్ చేసిన ఒక గంట పూర్తయిన తర్వాత నుంచే యూరియా బస్తాలను తీసుకోవచ్చని అధి కారులు స్పష్టం చేశారు.దీని ద్వారా డీలర్ల వద్ద గందరగోళం తగ్గుతుందని.. సమయపాలన మెరుగుపడుతుందని.. భావిస్తున్నారు.పంటల వారీగా యూ రియా లిమిట్లు కొత్త విధానంలో భాగంగా..ప్రభుత్వం పంటల ఆధారముగా యూరియా పరిమితులను కూడా నిర?యించింది.వరి పంటకు ఎకరాకు 2.5 బస్తాలు..మక్క ఇతర పంటలకు ఎకరాకు 3 బస్తాలు..మిర్చి పంటకు ఎకరా కు 5.బస్తాలు వరకు మాత్రమే యూరియా అందజేయనున్నారు.ఈ లిమిట్ల ద్వారా అవసరానికి మించిన వినియోగాన్ని నియంత్రించి..అందరికీ సమానం గా ఎరువులు అందేలా చేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశం.రైతులు యాప్ వాడక ముపై అవగాహన పెంచుకొని బుకింగ్ చేసుకోవాలని వ్యవసాయ శాఖ సూచి స్తోంది.

# ప్రమాణ స్వీకారం చేస్తున్ననూతన పాలకవర్గానికి అభినందనలు

## మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్



నేటిశుభోదయ: తలకొండపల్లి: తలకొండపల్లి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ నుండి బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించిన నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు ప్రత్యేక అభినందనలు నేడు ప్రమాణ స్వీకారోత్సవం సందరరేగా వారందరికీ హార్దిక శుభాకాంక్షలు..తెలియజేసిన తలకొండపల్లి మాజీ ఎంపీపీ. సిఎల్. శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన బిఆర్ఎస్ పార్టీ,అభ్యర్థులు మీ మీ గ్రామాలలో గ్రామ అభివృద్ధి ద్యేయంగా పనిచేయాలని,పాలకుడిగా కాదు ఇంటి సేవకుడిగా పని చేయాలని,పదవి కోసం కాకుండా మన ఊరి ప్రగతి కోసం, పాటుపడుతూ,అధికారం చెలాయించడానికి కాకుండా ఆప్యాయంగా ఆదుకోవడానికి ముందుకు రావాలని తెలిపారు.

# స్వాతంత్ర్య సమరయోధురాలు చావా సుగుణమ్మ మృతి



ఖమ్మం, నేటి శుభోదయ ::: స్వాతంత్ర్య సమరయోధురాలు, కమ్యూనిస్టు పార్టీ ప్రముఖ నాయకుడు చావా వెంకటేశ్వరరావు సతీమణి చావా సుగుణమ్మ (90) ఆదివారం మృతిచెందారు. ఆమె గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆమె కుమారుడు వేణు తిరుమలాయపాలెం సహకార సంఘం అధ్యక్షునిగా పనిచేస్తున్నారు. ఆమె మృతివార్త తెలిసిన వెంటనే సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి తదితరులు మృతదేహంపై అరుణపతాకాన్ని ఉంచి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం నాయకురాలు బుగ్గవీటి సరళ, సిపిఐ నాయకులు చావా వెంకట్రావు తదితరులు ఉన్నారు. ఆమె అంత్యక్రియలు సోమవారం తిరుమలాయపాలెం మండలం కొక్కిరేణిలో ఉదయం 11 గంటలకు జరుగుతాయని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

# జల్లేపల్లి నూతన సర్పంచ్ అనపర్తి రవి ప్రమాణ స్వీకారానికి గ్రామస్తులందరూ హాజరు కావాలని కోరుచున్నాను

## కాంగ్రెస్ నాయకులు పోట్ల కిరణ్ కుమార్




తిరుమలయపాలెం డిసెంబర్ 21 (నేటి శుభోదయ): తిరుమలాయపాలెం మండల పరిధిలోని జల్లేపల్లి గ్రామంలో సోమవారం నాడు నూతన సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థి అన్నపర్తి రవి, వార్డు మెంబర్ల ప్రమాణ స్వీకారోత్సవానికి గ్రామ ప్రజలందరూ హాజరై సర్పంచిని ఆశీర్వదించాల్సిందిగా కోరుచున్నాం. గ్రామాభివృద్ధిలో మీ సలహాలు, సూచనలు ఇవ్వవలసిందిగా, అలాగే గ్రామ అభివృద్ధిలో గ్రామ ప్రజలందరి భాగస్వామ్యం కావాలని కోరుకుంటున్నామని పోట్ల కిరణ్ తెలియజేశారు. అరాచకాలు లేకుండా, శాంతియుతంగా గ్రామ అభివృద్ధి చేసుకుందామని ముఖ్యంగా యువతకు ఉపాధి, మరియు ఉద్యోగ అవకాశాలు వచ్చే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకునే దాంట్లో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని కిరణ్ కుమార్ తెలియజేశారు.

## విప్పలమడక గ్రామ పంచాయతీ ఆఫీసులో ప్రమాణ స్వీకారం

విప్పలమడక గ్రామ ప్రజానీకం అందరూ ఆహ్వానీతులే

నా గెలుపు కోసం క ృషి చేసిన ప్రతి ఒక్కరు రావాలని కోరుతున్నాను

సర్పంచి మేడా హేమీమా చక్రపాణి



వైరా నేటి శుభోదయ: వైరామండలంలోని విప్పలమడక గ్రామ పంచాయితీ ప్రజలందరికీ నమస్కారం. నేను మీ మేడా హేమీమా చక్రపాణి గ్రామ పంచాయితీ ప్రథమ పౌరురాలిగా నాకు అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఈరోజు 22-12-2025న సోమవారం సాయంత్రం 3.45 నిమిషాలకు విప్పలమడక గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయితీ ప్రథమ పౌరురాలుగా ప్రమాణ స్వీకారం చేస్తున్నాను . ప్రియతమ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మరియు జిల్లా మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు,నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ సారధ్యంలో మన పంచాయతీని మరింత అభివ ృద్ధి పథంలో నడిపిస్తానని అలాగే నాపై నమ్మకంతో నన్ను సర్పంచ్ గా గెలిపించిన ప్రజల సమస్యల పరిష్కారం, గ్రామ పంచాయితీని అభివ ృద్ధి చేయటానికి నా వంతు క ృషి చేస్తానని అన్నారు. ఈరోజు జరగ బోయే ప్రమాణ స్వీకార మహోత్సవానికి పంచాయితీ ప్రజలు, గ్రామ పెద్దలు, అన్ని పార్టీల నేతలు, మిత్రులు శ్రేయోభిలాషులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేసి నన్ను ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను.

## ప్రమాణ స్వీకారం చేసే నూతన గ్రామపంచాయతీ పాలకులకు శుభాకాంక్షలు

జిల్లా కాంగ్రెస్ నాయకులు మందడి ఇజ్రాయిల్



తిరుమలాయపాలెం మండలం: డిసెంబర్ 21 (నేటి శుభోదయ): తిరుమలయపాలెం మండలంలోని 40 గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించి నూతన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబెర్స్ గా సోమవారం ప్రమాణ స్వీకారం మహోత్సవం చేయబోతున్న అభ్యర్థులకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు మందడి ఇజ్రాయిల్ వారి అందరికి ముందుగా మనసూర్తిగా హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందరరేగా వారు మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ ప్రథమ పౌరుడిగా ప్రమాణ స్వీకారం చేసిన ప్రతి గ్రామపంచాయతీ సర్పంచ్,మరియు ఉప సర్పంచ్, వార్డు మెంబెర్స్ గ్రామంలో ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ... నిరంతరం ప్రజా సేవా చేస్తూ అనునిత్యం ప్రజలకు అండగా ఉంటూ ప్రజల అభివ ృద్ధి కోసం పాటుపడాలని గ్రామ అభివ ృద్ధి ద్యేయంగా భావించి పని చేసినప్పుడే గ్రామపంచాయతీలు అభివ ృద్ధి చెందుతాయని మండలంలోని అన్నీ గ్రామపంచాయతీ పాలకులు అందరూ కూడా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో గ్రామపంచాయతీలను అభివ ృద్ధి చేసుకోవాలని అన్నారు. మండలం పరిధిలోని నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీలోని ప్రతి పరిపాలకుడు నిరంతరం ప్రజలకు సేవ చేస్తూ ప్రజనాయకుడిగా ఎదుగుతూ ప్రజల మన్ననలు పొందుతూ రానున్న రోజుల్లో మరెన్నో అత్యున్నతమైన మెరుగైన పదవులను సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించి మరింత ప్రజా సేవ చేస్తూ మహోన్నత నాయకులుగా ఎదుగుతూ ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఆనందంగా వుండాలని కోరారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




గుడివాడ, డిసెంబర్ 21 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) : ప్రతి నెల ఒకటి, మూడవ ఆదివారాల్లో రోటరీ ఆధ్వర్యంలో పినమనేని సిద్ధార్థ మెడికల్ కళాశాల హాస్పిటల్ సహకారం తో అందించే ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని రోటరీ క్లబ్ అధ్యక్షా, కార్యదర్సులు సూర్యచంద్రరావు గుళ్లపల్లి కిరణ్ బాబు అన్నారు. ఆదివారం స్థానిక పామర్రు రోడ్డులోని గార్డెన్సలో రోటరీ క్లబ్ నిర్వహించిన వైద్యశిబిరంలో పాల్గొని మాట్లాడారు. ఉచితంగా నిర్వహించే వైద్యశిబిరాలను ప్రతి ఒక్కరూ తప్పని సరిగా వినియోగించుకోవాలని కోరారు.క్యాంపులో ఎముకలు, కీళ్లు, గుండె, మధుమేహానికి, సంబంధించి ఆయా వైద్యులు 45 మంది రోగులను పరీక్షించి, వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశామన్నారు.. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్నిగ్ధశ్రీ,డాక్టర్ అభిషేక్ ఇంకా గురు సాయికృష్ణ ప్రత్యూష్, ఫాతిమ,వారి వారి విభాగాలలో వైద్య సేవలు అందించారు. పూర్వాధ్యక్షులు సుబ్రహ్మణ్యేశ్వరరావు, సూర్యచందరరావు, వెంకటేశ్వర రావు,శంకరరావు, మారుతీకుమార్, మహాదేవదేశాయ్, సాగిరాజు ఉదయభాస్కరరాజు, ఉదయకుమార్ రాజు నర్సింగ్ హెడ్ జివి రాఘవమ్మ పలువురు నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి డిసెంబర్ 21: ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ నెల 22వ తేదీ (సోమవారం) నుండి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ సి.నారాయణ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉండడం వల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ముగిసినందున ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.

## నన్ను గెలుపుంచిన 8వ వార్డు ప్రజలకు అభివందనాలు

మడ్డి సురేష్

8వ వార్డు మెంబర్.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి డిసెంబర్ 21: యాచారం మండల పరిధిలోని కుర్మిద్ద గ్రామంలో సిపిఐఎం పార్టీ శాఖ కార్యదర్శి మడ్డి సురేష్ నేను స్థానిక ఎన్నికల్లో 8వార్డులో ఇండిపెండెంటు అభ్యర్తిగా పోటీచేసి 5 మంది మీద గెలవడం జరిగింది. ఈ ఎన్నికల్లో డబ్బులు మద్యం ఏరులై పారిన విషయం తెలిసిందే. నేను ఎలాంటి డబ్బులు మద్యం తో ఓటర్లను మభ్య పెట్టలేదు సిపిఎం పార్టీ గా తీసుకున్న కార్యక్రమలల్లో ప్రజల తరపున చురుకుగా పాల్గొన్నను.ఫార్మ భూముల రైతులకు అండగా ఉండి పనిచేసిన. తర తరాలుగా సింగారం నందివన పర్తి తాటిపర్తి కుర్మి ద్ద రక్షిత కౌలుదార్లు 1400 ఎకరాల భూములు సాగుచేస్తున్న రైతులకు పట్టాలు చేయాలనీ చేసిన పోరాటంలో చురుకైనా పాత్ర పోషించిన. గ్రామంలో స్థానిక సమస్యలు వార్డులల్లో వాటర్ ఇతర సమస్యపై చేసిన పోరాటం ప్రజలల్లో మాంచి గుర్తింపు తెచ్చింది. ఈ వార్డులో అత్యధికంగా 6 మంది పోటీచేసిన ప్రజలు నన్ను గుర్తు పెట్టుకొని గెలిపించారు నాకు ఓటు వేసిన 8వ వార్డు ప్రజలందరికి అభివందనాలు తెలియ జేస్తున్నాను 8వ వార్డులో ఏ సమస్య వున్నా అభివృద్ధి చేస్తాను.నా పదవి వార్డుకే కాకుండా గ్రామం లో ఏ సమస్య వున్నా ముందు ఉండి పరిస్కారం చేయడం కోసం పనిచేస్తా గ్రామా అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తాను. విద్యార్థులు మంచిగా చదువు కోవడం కోసం స్టడీ సర్కిల్ పెట్టె ప్రయత్నం చేస్తాను మరియూ లైబ్రరీ ఏర్పాటు చేసే దానికోసం ప్రయత్నం చేస్తాను గ్రామాలల్లో గంజాయి మమ్మారి మనకు తెల్వకుండా చాపకింద నిరుల గ్రామాలల్లో చొరబడి యువకుల జీవితజాలను నాశనం చేస్తుంది గంజాయి మమ్మారి నుండి చెడు మార్గాలనుండి దూరం చేసి యూకులను ఉద్యోగ ఉపాధి అవకాశాల వైపున నడవడం కోసం నా షాయ శక్తుల పని చేస్తాను ప్రభుత్వ పతకాలు ముఖ్యంగా ఆసరా పేక్షన్ ఇందిరమ్మ ఇండ్లు తదితర పథకాలు వచ్చే విదంగా పోరాటం చేస్తాను.భవిషత్తులో ప్రజలకు అండగా ఉండి ఏ సమస్య వున్నా ముందు ఉండి పని చేస్తాను.

## గుడివాడ వైఎస్ఆర్సిపి కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పుట్టిన రోజు వేడుకలు

ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్న ప్రజలు, పార్టీ శ్రేణులు, అభిమానులు



గుడివాడ, డిసెంబర్ 21 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) పట్టణంలో వాడవాడల మాజీ సీఎం, వైయస్సార్ సిపి అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి 53వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైయస్ జగన్ పుట్టినరోజు కేక్ ను కట్ చేసిన నాయకులు ఒకరికొకరు తినిపించుకుంటూ, జై జగన్ అంటూ నినాదాలు చేస్తూ ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ వ్యాప్తంగా జరిగిన వేడుకల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందరరేగా నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గమంత జగన్ పుట్టినరోజు వేడుకలు ఎంతో ఘనంగా జరగడం సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికలు వస్తే జగన్ ను సీఎం చేసేందుకు ప్రజలందరూ




సిద్ధంగా ఉన్నారని వైసిపి నాయకులు పేర్కొన్నారు.దేశ చరిత్రలో ఎవరు చేయనన్ని సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించిన జగన్ చిరస్మరణీయుడని నాయకులు కొనియాడారు. కక్షపూరిత ధోరణితో పాలన చేస్తున్న, కూటమి పాలనపై ప్రజలంతా విరక్తి చెంది ఉన్నారని నాయకులు పేర్కొన్నారు. ఇటీవల ఎల్లో మీడియా నిర్వహించిన సర్వేల్లో సైతం కూటమి ప్రభుత్వంపై 70% ప్రజలు విరక్తితో ఉన్నట్లు నివేదికలు వచ్చాయని వైసీపీ నాయకులు తెలియజేశారు. రాబోవు ఎన్నికల్లో వైసిపి విజయాన్ని అడ్డుకోవడం ఎవరి తరం కాదని నాయకులు స్పష్టం చేశారు.నాటి ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కుమారుడిగా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన జగన్ సంక్షేమ పాలన అందించడంలో తండ్రిని మించిన తనయుడిగా అన్ని వర్గాల ప్రజలకు ఆప్తబంధువుగా జగనన్న నిలిచారని కొనియాడారు. విద్య, వైద్యం, పోర్టులు వంటి అనేక రంగాల్లో విప్లవాత్మక మార్పులతో అభివ ృద్ధికి బాటలు వేసి ఆంధ్ర రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలిపిరాని ప్రశంసించారు. కోవిడ్ సమయంలో సీఎం జగన్ చేపట్టిన చర్యల వల్ల ఇతర రాష్ట్రాలతో పోల్చితే మరణాలు తక్కువ. విపత్కర పరిస్థితులను వైఎస్సార్సీపీ ప్రభుత్వం సమర్ధంగా ఎదుర్కొంది. కోవిడ్తో ఆదాయం అడుగంటినా సామాన్యుల కష్టాలే ఎక్కువని భావించిన వైఎస్ జగన్ 2021లో ఏ ఒక్క పథకాన్ని ఆపకుండా నిరాటంకంగా అమలు చేశి సంక్షోభంలో పేదలను గట్టెక్కించారు.ఆర్థిక సమస్యలతో ఏ పేదింటి బిడ్డ చదువు ఆగిపోకూడదు.. వారు బాగా చదవాలి, అప్పుడే అభివ ృద్ధి సాధ్యమవుతుంది. ఇంగ్లిష్ మీడియంలో చదువుకుని వారంతా ఉన్నతంగా ఎదగాలన్నది వైఎస్ జగన్ ఆకాంక్షించారు టీడీపీ ప్రభుత్వంలో సౌకర్యాలకు దూరమై ప్రభుత్వ బడులకు జవసత్వాలు కల్పించి వాటిని కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా పరుగులు పెట్టించారు.కులం, మతం, ప్రాంతం, పార్టీ లు చూడకుండా.. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అన్నీ అందాయని, టిడిపి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు చేయలేదు అన్నారు. ఇప్పుడు విజన్ 2047.. అని కొత్త రాగం పాడుతున్నారని విమర్శించారు. మళ్ళీ జగనన్న ముఖ్యమంత్రిగా రావాలని ప్రజలు కోరుకుంటున్నట్లు తెలిపారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాజకీయాల్లో కొత్త ఒరవడిని తీసుకువచ్చిన ధీశాలి, విజనరీ అని ఆయన చేపట్టిన సంక్షేమ, అభివ ృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రతి ఇంటి లో కుటుంబ సభ్యుడిగా, కోట్లాది ప్రజల గుండె చప్పుడుగా మారారని తెలిపారు. గెలుపు, ఓటములకు అతీతంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న జగన్ మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గొర్ల శీను, నాయకులు పాలేటి చంటి, కొంకితల ఆంజనేయ ప్రసాద్, కందుల నాగరాజు, పెయ్యల ఆదాము, అడబాల అప్పారావు, గుళ్ళపూడి చంద్రశేఖర్, కోటప్రోలు నాగు, గుదే రవి, లోయ రాజేష్, షేక్ సయ్యద్ , ఎస్కే బాజీ ,జ్యోతుల సత్యవేణి, రమిజా, మరియు గుడివాడ, గుడ్లవల్లేరు, నందివాడ, మండలాల నాయకులు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అలాగే రాష్ట్ర పోలీస్ హౌసింగ్ బోర్డు మాజీ డైరెక్టర్ నీలాపు వెంకట మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద జగన్మోహనరెడ్డి పుట్టిరోజు సందర్భంగా కేక్ ను కట్ చేశారు. కార్యక్రమంలో నాయకులు పాపిశెట్టి ప్రసాద్, దొంకాడ రవితేజ, కోలా సతీష్, సాగా సాయి గణేష్, పాగోలు రాఘవ, ర్యాలీ సాయికుమార్, జోజి, రవి, హిరణి తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణులకు కమ్యూనిటీ హాల్ నిర్మించాలి : బాణాల

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నియోజకవర్గ స్థాయి విశ్వబ్రాహ్మణ సంఘ సమావేశాలు నిర్వాహకులు బచ్చల పద్మా చారి , కెసోజు వీరాచారి , చెన్నోజు పుల్లయ్యా , వేగ్గలం పాండురంగ చారి , నల్ల నాగుల కొండయ్య చారి , మామిళ్ళ పల్లి వీరభద్రా చారి , నర్సింగోజు క ృష?మా చారి , ఆకవాల నాగేశ్వర రావు , చిత్తోజు చిదంబరా చారి ల ఆధ్వర్యంలో ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ విశ్వబ్రాహ్మణ సంఘం నియోజకవర్గ సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది . వేలాదిమంది విశ్వబ్రాహ్మణ కులస్తులు





విచ్చేసిన ఈ యొక్క నియోజకవర్గస్థాయి సమావేశంలో విశ్వబ్రాహ్మణ సోదరులు వారు ఎదుర్కొంటున్న సమస్యలు పట్ల ఏకరువు పెట్టారు . ప్రధానంగా వ ృత్తి పనిమీద ఆధారపడి జీవించే ఈ కులస్తులు కార్పోరేట్ సంస్థలు రంగ ప్రవేశం చేయటం వల్ల తినటానికి తిండి లేని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని వాపోయారు . ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్వబ్రాహ్మణ కులస్తుడు సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్ మాట్లాడుతూ స ృష్టికి మూలం విశ్వబ్రాహ్మణులు అని . కాలజ్ఞానం రాసింది మన బ్రహ్మం గారేనని , తెలంగాణకు నీళ్లు నిధులు నియామకాల ఆవశ్యకత గుర్తించింది కూడా మన జయశంకర్ సార్ అని , తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అశువులు బాసి అమరుడయింది కూడా మన శ్రీకాంతాచారి అని , ఇంతటి మహోన్నత వ్యక్తులు పుట్టిన కులంనకు సరైన ప్రాధాన్యత దక్కటం లేదని అన్నారు . విశ్వబ్రాహ్మణులు లేనిదే సమాజం లేదని అలాంటి విశ్వబ్రాహ్మణ సోదరులకు ఎటువంటి ప్రయోజనం తగ్గటం లేదని వాపోయారు . ఈ ఖమ్మం నియోజకవర్గం లో సుమారు 18 వేల ఓట్లున్న విశ్వబ్రాహ్మణులకు కార్పొరేషన్ ఎన్నికలలో కనీసం ఐదు సీట్లు అయినా ఇవ్వాలని డిమాండ్ చేశారు . అంతేకాకుండా ఈరోజు ప్రతి ఒక్కరి నూట స్కిల్ డెవలప్మెంట్ అనే పదం ప్రతి ఒక్కరూ ఉచ్చరిస్తున్నారని , అసలు స్కిల్ డెవలప్మెంట్ అనేది నేర్పిందే విశ్వబ్రాహ్మణులు అని , ప్రధానంగా చేతివ ృత్తుల మీద ఆధారపడిన విశ్వబ్రాహ్మణులకు ఖమ్మం నగరంలో ఐదు ఎకరాల భూమిని కేటాయించాలని , అందులో కమ్యూనిటీ హాల్ తో పాటు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణా తరగతుల కొరకు ప్రత్యేక గదులు నిర్మించాలని అన్నారు . ఈ కార్పొరేట్ యుగంలో పనులు లేక పస్తులు ఉంటున్న వెండి బంగారు పనులు చేసే కంసాలి వారికి , ఫర్నిచర్ పనిచేసే కార్పెంటర్లకు , శిల్పాలు చెక్కే శిల్పులకు , ఇత్తడి వస్తువులు తయారుచేసే కంచరులకు తదితర విశ్వబ్రాహ్మణ కులస్తులకు నైపుణ్యం నేర్పించి వస్తువులు తయారు చేసే మార్కెటింగ్



సౌకర్యం కూడా కల్పించినట్లయితే మెరుగైన ఫలితాలు వస్తాయని అన్నారు . గౌరవ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు బీసీల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని వారిని సంప్రదించి మన సమస్యలను విన్నవించుకున్న ఎడల తప్పకుండా మనకు న్యాయం చేస్తారని తనకు పూర్తి విశ్వాసం ఉన్నదని మంత్రి అండదండలతో కులాభివ ృద్ధికి పాటుపడాలని అన్నారు .

## రాజానగరం నియోజకవర్గంలో విజయవంతంగా పల్స్ పోలియో కార్యక్రమం..

పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని

పిల్లలకు పోలియో చుక్కలు వేసిన ఎమ్మెల్యే 'బత్తుల'





కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె): తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా జరిగింది. కోరుకొండ, రాజానగరం, సీతానగరం మండలాలలోని ప్రాంతాలలో ఏర్పాటుచేసిన పోలియో శిబిరాలకు స్థానిక శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ విచ్చేసి పసిపిల్లలకు తన చేతుల మీదుగా పోలుచుక్కులు వేశారు. కోరుకొండ మండలం దోసకాయలపల్లి ప్రభుత్వ ఆసుపత్రి నందు ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలు వేసారు..ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బలరామకృష్ణ మాట్లాడుతూ.. పోలియో అంటే... పోలియో పోలియోమైలిటిస్ అని కూడా పిలుస్తారు అనేది నాడీ వ్యవస్థపై దాడి చేసే వైరస్ వల్ల కలిగే అత్యంత అంటు వ్యాధి. 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు ఇతర సమూహాల కంటే వైరస్ బారిన పడే అవకాశం ఉంది కావున




పోలియో వ్యాక్సిన్ 1953లో అభివృద్ధి చేయబడింది. మరియు 1957లో అందుబాటులోకి వచ్చిందని చిన్నారులకు తప్పనిసరిగా పోలియో డ్రాప్స్ వేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో ఎన్డీయే కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్యను పరిష్కరించిన తెలుగుదేశం నాయకులు



యాడికి డిసెంబర్ 21 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక: తాడపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సమస్యలు తెలిసిన వెంటనే త్వరితగతిన పరిష్కరిస్తూ ఇది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని చేసి చూపిస్తున్న మండల తెలుగుదేశం నాయకులు. మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో కరెంటు ,నీటి సమస్య అధికంగా ఉందని తెలుసుకున్న మండల తెలుగుదేశం నాయకులు శనివారం వీధులలో పర్యటిస్తూ సమస్యలు ఎక్కడ ఉన్నాయో తెలుసుకుని వాటిని పరిష్కరించడానికి అధికారులను సమన్వయం చేసుకొని సమస్య పరిష్కారానికి కృషి చేశారు. రాఘవేంద్ర కాలనీలోని ఒక వీధిలో ఉన్న బోరు చాలా రోజులుగా కరెంటు సమస్యతో మోటార్ చెడిపోయి నీరు రాక ఇబ్బంది పడుతుంటే తెలుసుకొని, కొత్త మోటరు, స్టాటర్ బాక్స్ రెండు బిగించి నీటిని వదలడం జరిగింది. చాలా రోజుల తర్వాత మోటర్ రిపేర్ చేసినందుకు ఆ వీధిలోని వారంతా ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డికి, మండల తెలుగుదేశం నాయకులు మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, గొర్తి రుద్రమ నాయుడు తదితర టిడిపి నాయకులకు కృతజ్ఞతలు తెలపడం జరిగింది.



## నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు!..

మీపిల్లల భవిష్యత్తుకు భరోసా!.. - జడ్పీ.టి.సి వాళ్ళ రంగారెడ్డి!..



వి.ఆర్.పురం,డిసెంబర్ 21(నేటి శుభోదయ ప్రతినిధి): వరరామచంద్రాపురం, మండలం పోచవరం,టూరిజం బోట్ పాయింట్లో ఆదివారం పోలియో చుక్కల కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పుట్టినబిడ్డ మొదలుకొని ఐదు సంవత్సరాలలోపు ఉన్న పిల్లలందరూ పోలియో చుక్కలు వేయించుకోవాలని జడ్పీ.టి.సి వాళ్ళ రంగారెడ్డి, సూచించారు.పోలియో రహిత సమాజాన్ని నిర్మించడం మన అందరి భాధ్యతగా ఉండాలని సూచించారు. కొన్ని కొన్ని పొరపాట్లు వలన పిల్లలు అనారోగ్యానికి గురైన సందర్భాలు ఉన్నాయని,అందుకే ప్రత్యేక శ్రద్ధతో పిల్లల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరారు.చిన్న పాపే రేపు దేశానికి కంటిపాప ఔతుందని వివరించారు. ఈకార్యక్రమంలో" జీడిగుప్ప"మెడికల్ అధికారి,ఏ.ఎన్.ఎం, లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

# టెట్ పరీక్షను వాయిదా వేయాలి

### టీఎస్ యుటిఎఫ్ మంచాల మండలం అధ్యక్షుడు డాక్టర్ అజ్మత్ ఖాన్.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి డిసెంబర్ 21: తెలంగాణ రాష్ట్రంలో జనవరి 3 నుంచి నిర్వహించనున్న ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)ను వాయిదా వేయాలని మంచాల మండల అధ్యక్షులు డాక్టర్ ఆజ్మత్ ఖాన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత ఇరవై రోజులుగా రాష్ట్రంలో జరిగిన పంచాయతీ ఎన్నికల విధుల నిర్వహణలో పాల్గొన్న ఉపాధ్యాయులు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, ప్రిసైడింగ్ అధికారులు, సహాయక ప్రిసైడింగ్ అధికారులుగా బాధ్యత లను నిర్వర్తించారని,దాని వల్ల టెట్ పరీక్షకు సన్నద్ధమవ్వడానికి తగిన సమయం వారికి లభించలేదని పేర్కొన్నారు. టెట్ పరీక్షకు సిద్ధమవ్వడానికి వారికి తగినంత సమయం ఇవ్వాలని, అందుకే జనవరి నెలలో జరగనున్న ఈ పరీక్షను వాయిదా వేయాలని కోరారు.

## బాపట్ల జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు బాపట్ల డిఎస్పి రామాంజనేయులు ఆధ్వర్యంలో సిఐ హరికృష్ణ సూచనలు మేరకు చందోలు ఎస్ఐ మర్రి వెంకట శివ కుమార్ ట్రాఫిక్ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్, హెల్మెట్ పై అవగాహన కారులో ప్రయాణికులు సీటు మొదలగు వాటిపై అవగాహన కల్పించారు చందోలు హైవే పై నిర్వహించారు



బాపట్ల నేటి శుభోదయ డిసెంబర్ 21: ఈరోజు చందోలు ఎస్సై మర్రి వెంకట శివకుమార్ వారి విధి నిర్వహణలో భాగంగా చందోలు హైవేపై వాహన తనిఖీలో భాగంగా వాహనదారులతో మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ తెలియపరుస్తూ హెల్మెట్ పై అవగాహన కల్పిస్తూ కారులో ప్రయాణికులకు సీట్ బెల్ట్ పై అవగాహన కల్పిస్తూ రైతులు ధాన్యాన్ని ట్రాక్టర్ పై అధిక లోడు వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇటీవల కాలంలో చాలా యాక్సిడెంట్స్ గల కారణాలు అతివేగం వల్ల హెల్మెట్ ఉపయోగించకపోవడం వల్ల జరుగుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో చందోలు ఎస్సై మర్రి వెంకట శివకుమార్ వారి సిబ్బంది పాల్గొన్నారు.

## బాపట్ల పట్టణంలోని 3వ వార్డు రెల్లికాలని ఎలిమెంటరీ స్కూల్లో, బాపట్ల పట్టణంలోని 7వ వార్డు శారదాపురి కాలనీలో ప్రైమరీ హెల్త్ సెంటర్ లో పల్స్ పోలియో కార్యక్రమంలో



బాపట్ల శుభోదయ డిసెంబర్ 21: బాపట్ల పట్టణంలోని 3వ వార్డు రెల్లికాలని ఎలిమెంటరీ స్కూల్లో, బాపట్ల పట్టణంలోని 7వ వార్డు శారదాపురి కాలనీలో ప్రైమరీ హెల్త్ సెంటర్ లో పల్స్ పోలియో కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ:- ఈ రోజు కేంద్ర,రాష్ట్రా ప్రభుత్వాలు అత్యంత ముఖ్యమైన ప్రజారోగ్య కార్యక్రమం అయిన పల్స్ పోలియో కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. పోలియో అనేది చిన్న పిల్లలను ఎక్కువగా ప్రభావితం చేసే ప్రమాదకరమైన వ్యాధి ఇది ఒకసారి వచ్చిందంటే జీవితాంతం వికలాంగత్వానికి దారి తీస్తుంది. దురదృష్టవశాత్తు,దీనికి పూర్తి చికిత్స లేదు. కానీ నివారణ మాత్రం ఖచ్చితంగా ఉంది, అదే పోలియో చుక్కలు. మన దేశ ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమం వల్లనే భారత్ ఈ రోజు పోలియో - రహిత దేశంగా నిలిచింది. ఇది ప్రభుత్వంతో పాటు ప్రజలందరి సహకారంతో సాధ్యమైంది. అయినప్పటికీ, మనం నిర్లక్ష్యం చేయకూడదు. ఎందుకంటే పోలియో వైరస్ మళ్లీ ప్రవేశించే అవకాశం ఉంది. అందుకే 0 నుంచి 5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి, ప్రతి పల్స్ పోలియో రౌండ్‌లో పోలియో చుక్కలు వేయించడం చాలా అవసరం. ఇప్పటికే వేసినా, మళ్లీ వేయించాలి. ఇది పూర్తిగా సురక్షితం, ఉచితం. ఈ సందర్భంగా తల్లిదండ్రులందరికీ నేను ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. ఎలాంటి అపోహలు నమ్మకుండా, మీ పిల్లల భవిష్యత్తు కోసం తప్పకుండా పోలియో చుక్కలు వేయించండి. "ఒక్క పిల్లవాడిని కూడా మిస్ కాకూడదు" అనే నినాదంతో ముందుకు సాగుదాం. పోలియో రహిత భారతాన్ని కాపాడుదాం అని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ జనసేనా పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు మరియు తెలుగుదేశం,జనసేన,బీజేపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి 54వ జన్మదిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి ఆధ్వర్యంలో బాపట్ల నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్సార్ యువజన విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో రక్తదానం



బాపట్ల నేటి శుభోదయ డిసెంబర్ 21: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి 54వ జన్మదిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి ఆధ్వర్యంలో బాపట్ల నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్సార్ యువజన విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేస్తున్న రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి దొంతిపోయిన జయ భారత రెడ్డి, కర్లపాలెం మండల యువజన విభాగం ఉపాధ్యక్షులు తుమ్మ మురళీకృష్ణ రెడ్డి, కర్లపాలెం మండల యువజన విభాగం కార్యదర్శి మందపాటి పాపారావు.

## రోటరీ క్లబ్ బాపట్ల వారి ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమం....





**(నేటి శుభోదయ):** ఈరోజు స్థానిక పాత బస్టాండ్ సెంటర్లో పల్స్ పోలియో శిబిరము లో రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల వారి ఆధ్వర్యంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ అధ్యక్షుడు వేజండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ.....స్థానిక పాత బస్టాండ్ నందు ఏర్పాటు చేసిన పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించటం జరిగింది. చిన్నారులు 0 నుండి 5 సంవత్సరాలలోపు పిల్లలు ప్రతి ఒక్కరు పోలియో చుక్కలు వేయించుకొని పోలియోను ప్రారత్రోలాలని, పోలియో రహిత సమాజంగా మన దేశం ఉండాలన్నారు. ఈ కార్యక్రమం సోమవారం ,మంగళవారం కూడా తమ తమ ఇళ్లకు ఏఎన్ఎంలు వచ్చి చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తారని దీన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రోటరీ సీనియర్ సభ్యులు కే ఉపేంద్ర గుప్త, జిట్టా శ్రీనివాసరావు, ఎం సుధీర్ కుమార్, వెంకటేశ్వర రావు, డాక్టర్ మౌనిక, ఏఎన్ఎంలు రూతు, రమాదేవి లు పాల్గొన్నారు.



**బాపట్ల నేటి శుభోదయ డిసెంబర్ 21 : జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా బాపట్ల పట్టణం రైల్వే పేట ప్రాథమిక పాఠశాలలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభిచారు కలెక్టర్ వినోద్ కుమార్. ఈ సందర్భంగా చిన్నారులకు ఆయనే స్వయంగా పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో గ్లోరియా, డిఎమ్ హెచ్ ఓ . విజయమ్మ పాల్గొన్నారు.**

## స్వర్గీయ ఎన్టీఆర్, బొడ్డు భాస్కర రామారావు విగ్రహాలకు ఘనంగా నివాళులర్పించిన టిడిపి జిల్లా అధ్యక్షుడు బి.వి.ఆర్..

### తన తల్లి ఆశీర్వాచనాలు అందుకుని జిల్లా అధ్యక్షుడిగా కార్యక్రమాలకు శ్రీకారం..





కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె): తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా రాజనగరం టిడిపి ఇంచార్జ్, రాజమహేంద్రవరం 'రుడా' చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి ఆదివారం మధ్యాహ్నం పార్టీ అధిష్టానం నుంచి నియామక ఉత్తర్వులు అందుకున్నారు. అధికారిక ప్రకటన వెలువడిన సందర్భంగా పెద్దపూడి మండలం పెద్దాడ గ్రామంలో ఉన్న తన తల్లి గారి దగ్గరికి వెళ్లి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం స్వర్గీయ ఎన్టీ రామారావు, బొడ్డు భాస్కర రామారావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిడిపి తూర్పుగోదావరి జిల్లా నూతన అధ్యక్షులు గాని నియమించబడిన బొడ్డు వెంకటరమణ చౌదరికి తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రతినిధులు, ఎన్డీఏ కూటమి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఆయనకు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు.





## గట్టుఇప్పలపల్లి లో విజయోత్సవ ర్యాలీ పాల్గొన్న తల్లోజు ఆచారి

### గట్టు ఇప్పలపల్లి సర్పంచ్ జినుకుంట్ల చంద్రశేఖర్



నేటిశుభోదయ: తలకొండపల్లి: తలకొండపల్లి మండలం గట్టు ఇప్పలపల్లి గ్రామ సర్పంచ్ జింకుట్ల చంద్రశేఖర్ విజయోత్స ర్యాలీకి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ జాతీయ బీసీ కమిషన్ తల్లోజు ఆచారి, గ్రామ సర్పంచ్. ఉప సర్పంచ్. అనిత విజయ్. గ్రామ వార్డ్ మెంబర్లు. బిజెపి సీనియర్ నాయకులు.శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ర్యాలీలో ఆచారి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి జింకుట్ల చంద్రశేఖర్,వారి పలకవర్గానికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నాను. గ్రామ అభివృద్ధికి నా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ నిధులే ఎక్కువగా ఉంటాయని, వాటన్నిటిని సద్వినియోగం చేసుకోవాలని, సర్పంచిగా చంద్రశేఖర్ ను గెలిపించిన ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో మండలంలోని బిజెపి పార్టీ సీనియర్ నాయకులు,శానముని పాండు. మంగళ్ పాండు,బిక్కి కుమార్,కళ్యాణ్ కార్ లక్మణ్ రావు,మండల వెంకటేష్,వీర బొమ్మ శ్రీను,నాగిల్ల రమేష్,గుండ్రాతి జంగయ్య,లక్ష్మణరావు, యాదగిరి, రాఘవేందర్, సందీప్,దిలీప్,బిక్కులు,దేరంగుల నరసింహ, కొత్తపల్లి పవన్, ముకురాల,మల్లయ్య, సురేష్, కోల రమేష్ కోల రామస్వామి,సాయి రామ్, ఎట్టి రాజు, కుమార్, గ్రామ పెద్దలు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## జన్మదినాన్ని మానవత్వంతో మేళవించిన జర్నలిస్టులు



గజ్వేల్ నియోజకవర్గం, 21 డిసెంబరు 2025 (నేటి శుభోదయ): తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి జన్మదినాన్ని సిద్దిపేట జిల్లా జర్నలిస్టులు మానవీయ విలువలకు అద్దం పడేలా జరుపుకున్నారు. సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మరాటి కృష్ణమూర్తి, గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు గూడాల శేఖర్ గుప్తా ఆధ్వర్యంలో స్నేహ లైన్స్ క్లబ్ సహకారంతో అల్పాహారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పేదలు, అవసరంలో ఉన్నవారి ముఖాల్లో చిరునవ్వు తెచ్చే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం జర్నలిజం అంటే కేవలం వార్తలు రాయడం మాత్రమే కాదు, సమాజం పట్ల బాధ్యత కూడా అనే సందేశాన్ని ఇచ్చింది. ఈ కార్యక్రమంలో టీజేయూ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీకాంత్ చారి, రాష్ట్ర నాయకులు సిద్దల రవి, బైరి ప్రభాకర్ తదితరులు పాల్గొని సేవా కార్యక్రమాన్ని మరింత ఉత్సాహంగా కొనసాగించారు. ఈ సందర్భంగా పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, జర్నలిస్టుల హక్కులు, గౌరవం కోసం నిరంతరం పోరాడుతున్న బింగి స్వామి సేవలు అనేక మందికి ప్రేరణగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఆయనకు మంచి ఆరోగ్యం, దీర్ఘాయుష్షు ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ, సేవాభావంతో కూడిన ఈ జన్మదినం మరెందరికో ఆదర్శంగా నిలవాలని అన్నారు.



## జాతీయ లోక్ అదాలత్ ద్వారా 3054 కేసులు పరిష్కారం

ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లావ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ కు విశేష స్పందన లభించిందని, వీటి ద్వారా 3054 కేసులు పరిష్కార మయ్యాయని, 63 సైబర్ క్రైమ్ కేసుల్లో 35 లక్షలకు పైగా రిఫండ్ మొత్తాన్ని బాధితులకు అందజేశారని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా రాజీకి అవకాశం ఉండి పరిష్కరించిన 3054 కేసుల్లో ఎఫ్ఐఆర్ కేసులు -478, ఈ పెట్టి కేసులు -947, డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులు - 1629, సైబర్ కేసులు -63 పరిష్కరించడం ద్వారా 35,11,026/- రూపాయలు బాధితులకు అందజేశారని తెలిపారు. రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించి కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బంది పోలీస్ కమిషనర్ అభినందించారు. అదేవిధంగా లోక్ అదాలత్ సద్వినియోగం సహకరించిన న్యాయవాదులు, కక్షిదారులు, న్యాయసేవాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వికారాబాద్ బార్ అసోసియేషన్ సభ్యులకు ఢిల్లీ పర్యటనకు శుభాకాంక్షలు తెలిపిన శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ గారు






నేటి శుభోదయ వికారాబాద్ 21 డిసెంబర్ : వికారాబాద్ జిల్లా బార్ అసోసియేషన్ సభ్యులు, ఢిల్లీలోని సుప్రీం కోర్టు, పార్లమెంట్ భవనం, సేవాగ్రామ్ వంటి ప్రాముఖ్యమైన ప్రాంతాలకు పర్యటన చేయనున్న సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి మరియు వికారాబాద్ శాసనసభ్యులు గౌ. శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు నిన్న రాత్రి నాంపల్లి రైల్వే స్టేషన్‌లో వారికి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా: సభ్యులకు ఢిల్లీలో రెండు రోజులపాటు భోజన వసతులు కల్పిస్తూ సహాయం చేశారు వారు ఇచ్చిన సలహాలతో పర్యటన పూర్తి చేయాలని ఆకాంక్షించారు న్యాయ వృత్తి ప్రాముఖ్యత న్యాయపరమైన అవగాహన పెంపొందించుకోవడంలో ఈ పర్యటన ఉపయోగపడుతుందన్నారు బార్ అసోసియేషన్ సభ్యులు శాసనసభాపతికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ పర్యటన వారు న్యాయ రంగ అభివృద్ధికి తోడ్పడేలా దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## గ్రామాల అభివృద్ధి కోసం అందరూ ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపు ఇచ్చిన బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి





షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 21 : షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ గ్రామ పంచాయత్ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యుల ఆత్మీయ సమేళనం నూతనంగా ఎన్నికైన బీజేపీ ఉపసర్పంచ్ శ్రీ వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రజలందరూ ఐక్యంగా నిలబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ మరియు అభివృద్ధి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా ప్రజాప్రతినిధులు బాధ్యతగా కృషి చేయాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం పూర్తి కట్టుబాటుతో పనిచేస్తోందని తెలిపారు. గ్రామ పంచాయత్‌లను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడంలో సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు కీలక పాత్ర పోషించాలని అన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో విజయం సాధించిన నూతనంగా ఎన్నికైన సర్పంచ్ శ్రీ బాబు నాయక్ గారు, ఉపసర్పంచ్ శ్రీ దూడల వెంకటేష్ గారు, వార్డు సభ్యులు పి.వెంకయ్య నాయక్, ఈ.పవన్ కుమార్, పి. చందు నాయక్, కే.లావణ్య నాయక్,సహా ప్రజాప్రతినిధులను నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి గారు, సీనియర్ నాయకులు కొప్పుల రవిందర్ రెడ్డి గారు, నరేందర్ రెడ్డి గారు, లష్కర్ నాయక్ గారు, బీజేఎం రాష్ట్ర నాయకులు ప్యాట అశోక్ గారు, రమణ గారు, నందిగాం వెంకటేష్ గారు, శ్రీనివాస్ చారి గారు, దొడల లక్ష్మయ్య గారు, ప్రశాంత్ రెడ్డి, సంగెం నరసింహ గారు, ముకుందం గారు, మంగలి నరేష్ గారు,ప్రవీణ్ గారు, శేఖర్ గారు, రాజు గారు, నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు మరియు భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ ఆత్మీయ సమేళనం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

# నోట్లు లెక్కపెట్టి అలసిపోయిన సిబిఐ

### లెఫ్టినెంట్ కల్నల్ ఇంట్లో నోట్ల కొండ, భార్యపై కూడా ఎఫ్ ఐ ఆర్

న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: ఢిల్లీలోని ఆ మూసి ఉన్న గదిలో నోట్ల కట్టలు ఎంతలా పడి ఉన్నాయంటే, అనుభవజ్ఞులైన సిబిఐ అధికారుల కళ్లు కూడా బైర్లు కమ్మాయి. అల్మారాలు తెరిచి చూస్తే బట్టల కంటే ఎక్కువగా గులాబీ రంగు నోట్ల (రూ. 2000 లేదా రూ. 500 కట్టలు) బండిళ్లే ఉన్నాయి. పరిస్థితి ఎలా ఉందంటే, దాడికి వెళ్ళిన బృందం నోట్లు లెక్కపెట్టి అలసిపోయారు కానీ, ఆ నిధి మాత్రం తరగలేదు. దేశ రక్షణ బాధ్యతను మోసే యూనిఫాం వెనుక ఇంతటి భయంకరమైన అవినీతి ముఖం దాగి ఉంటుందని బహుశా ఎవరూ ఊహించి ఉండరు. రూ. 2.23 కోట్ల నగదు, దుబాయ్‌తో సంబంధాలు, భార్యాభర్తలిద్దరూ కల్నల్ హోదాలో ఉన్న అధికారులు. ఇది కేవలం లంచం తీసుకున్న కేసు మాత్రమే కాదు, నమ్మకద్రోహం కూడా. రక్షకులే కోట్ల రూపాయల ఆశతో భక్షకులుగా మారితే మొత్తం వ్యవస్థ పునాదులు కదులుతాయి. సిబిఐ చేసిన ఈ దాడి రక్షణ శాఖ వర్గాల్లో కలకలం రేపింది. దుబాయ్ కనెక్షన్ మరియు లంచం కమాండ్ ఈ సంచలనాత్మక ఉదంతం డిసెంబర్ 19, 2025న ప్రారంభమైంది. రక్షణ మంత్రిత్వ శాఖలోని రక్షణ ఉత్పత్తి విభాగంలో డిప్యూటీ ప్లానింగ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న లెఫ్టినెంట్ కల్నల్ దీపక్ కుమార్ శర్మ ఒక పెద్ద కుట్రలో భాగస్వామి అని సిబిఐకి సమాచారం అందింది. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, రాజస్థాన్‌లోని శ్రీగంగానగర్‌లో కమాండింగ్ ఆఫీసర్‌గా (సిఓ) పనిచేస్తున్న అతని భార్య, కల్నల్ కాజల్ బాలి పేరు కూడా ఎఫ్ఐఆర్ (ఎఫ్ ఐ ఆర్) లో ఉంది. దుబాయ్‌కు చెందిన ఒక కంపెనీ కనుసన్నల్లోనే ఈ లంచాల నెట్‌వర్క్ నడుస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వేడెక్కిన నోట్లు లెక్కించే యంత్రాలు ఢిల్లీలోని దీపక్ శర్మ నివాసానికి సిబిఐ బృందం చేరుకున్నప్పుడు, అక్కడ దృశ్యం సినిమా సీన్‌ను తలపించింది. ఇంటి మూలల నుండి మొత్తం రూ. 2.23 కోట్ల నగదు స్వాధీనం చేసుకున్నారు. నోట్లు లెక్కించడానికి తెచ్చిన యంత్రాలు కూడా వేడెక్కాయి, అధికారులు గంటల తరబడి శ్రమించాల్సి వచ్చింది. శ్రీగంగానగర్ నుండి కూడా రూ. 10 లక్షల నగదు, అనేక అనుమానాస్పద పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ భారీ మొత్తం చూస్తుంటే ఈ దందా చాలా కాలంగా జరుగుతున్నట్లు తెలుస్తోంది. దేశ భద్రత విషయంలో బేరం జరిగిందా? సిబిఐ ఇప్పటికే లెఫ్టినెంట్ కల్నల్ దీపక్ కుమార్ శర్మ లంచం ఇచ్చిన వినోద్ కుమార్‌ను అరెస్టు చేసింది. కోర్టు వీరిద్దరినీ డిసెంబర్ 23, 2025 వరకు పోలీసు కస్టడీకి పంపింది. ఇప్పుడు దర్యాప్తు అంతా ఆ దుబాయ్ కంపెనీ చుట్టూ తిరుగుతోంది. ఈ లంచానికి బదులుగా దేశ భద్రతకు సంబంధించిన ఏదైనా సున్నితమైన సమాచారాన్ని వీరు లీక్ చేశారా అనే కోణంలో దర్యాప్తు సంస్థలు విచారణ జరుపుతున్నాయి.

## నూతన సర్పంచ్, వార్డ్ సభ్యులకు శుభాకాంక్షలు..

### కొత్తూరు మాజీ జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 21 : షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు సోమవారం ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా మాజీ జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ శుభాకాంక్షలు తెలిపారు. మీ హయంలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తూ విభిన్న రంగాల్లో దూసుకుపోవాలని, రాజకీయాలకతీతంగా గ్రామాన్ని అభివృద్ధి పరచాలని ఆమె ఆకాంక్షించారు.

# షాద్ నగర్ కోర్టు కాంప్లెక్స్ లో ముగిసిన లోక్ అదాలత్ కార్యక్రమం

### లోక్ అదాలత్ కార్యక్రమంలో పలు కేసులు రాజీ

### కేసుల పరిష్కారంలో పోలీసులు మరియు న్యాయవాదులు

### సహకరించిన ప్రతి ఒక్కరిని అభినందించిన అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి మరియు మండలం న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ స్వాతి రెడ్డి



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 21 : సివిల్, క్రిమినల్, బ్యాంక్, టెలిఫోన్ డిపార్ట్మెంట్, డ్రంక్ అండ్ డ్రైవ్, పిట్టి కేసుల పరిష్కారం దిశగా సాగిన లోక్ అదాలత్ కార్యక్రమం అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి మరియు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ స్వాతి రెడ్డి ఆదేశాలతో ప్రారంభమై ఈరోజు సాయంత్రం ముగిసింది. లోక్ అదాలత్ కార్యక్రమంలో మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్ స్వాతి రెడ్డి తో పాటు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కొత్త రవి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మల్యాల సాహితి, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పట్టణ న్యాయవాదులు, పోలీసు సిబ్బంది, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. రాజీమార్గమే రాజమార్గంగా సాగిన లోక్ అదాలత్ కార్యక్రమంలో కక్షిదారులు పాల్గొని వివిధ క్రిమినల్ మరియు సివిల్ కేసులలో రాజీ కుదుర్చుకోగా డ్రంక్ అండ్ డ్రైవ్ పిట్టి కేసులలో జరిమానాలు విధించారు. ఈరోజు జరిగిన లోక్ అదాలత్ కార్యక్రమంలో 4 బ్యాంకు కేసులు, 29 టెలిఫోన్ డిపార్ట్మెంట్ కేసులు , 326 క్రిమినల్ కేసులు, ఒక సివిల్ కేసు, 557 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు మొత్తం కలిపి 917 కేసులు పరిష్కరించబడ్డాయి. డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు పిటి కేసులలో 11,53,140/- జరిమానాలు విధించబడ్డాయి. లోక్ అదాలత్ కార్యక్రమం సందర్భంగా కేసుల పరిష్కారానికి చొరవ చూపిన న్యాయవాదులను మరియు పోలీసులను, కోర్టు సిబ్బందిని 16వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్ స్వాతి రెడ్డి అభినందించారు

# ప్రజల తరపున పోరాడిన నిజమైన విప్లవకారులు మార్క్సిస్టులే..

- అమరవీరుల స్మారకార్థం సాంస్కృతిక, సేవ కార్యక్రమాలు
- నరేగా రద్దుతో గిరిజన ప్రాంతాల్లో ఉపాధికి గండి..
- అటవీ చట్టాల రద్దుకు మోడీ ప్రభుత్వం కుట్ర..
- మోడీ విధానాలపై ప్రశ్నించేందుకు చంద్రబాబు జగన్ లకు భయమెందుకు..
- సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు..
- పోలవరం అక్రమాలపై న్యాయ విచారణకు డిమాండ్.
- ఆదివాసీల ఉద్యోగ కల్పనకు జీవో నెంబర్ 3 కోసం తక్షణమే ఆర్డినెన్స్.
- భూ పోరాటాలకు సిద్ధం కావాలి
- పోలవరం బంద్ కు సంపూర్ణ మద్దతు.
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు
- అమరవీరుల సంస్మరణ సభ తో ఎరుపెక్కిన చింతూరు.



అల్లూరి జిల్లా చింతూరు డివిజన్(నేటి శుభోదయ): ప్రజల తరపున పోరాడిన నిజమైన విప్లవకారులు మార్క్సిస్టులని, మార్క్సిస్టు సిద్ధాంతాన్ని అనుసరించిన కమ్యూనిస్టులేనని సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఈ మేరకైనా విద్య వైద్యం, మౌలిక వసతులు కల్పించబడ్డాయంటే అది సిపిఎం పోరాట ఫలితమేనని, ఈ పోరాటాలను రాబోయే రోజుల్లో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అమరవీరుల స్ఫూర్తితో యువత సిద్ధం కావాలని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు పిలుపునిచ్చారు. సిపిఎం అమరవీరుల సంస్మరణ సభ చింతూరులోని ప్రభుత్వ వైద్యాధికారి ప్రాంగణంలో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో భాగంగా బత్తుల భీష్మర రావు భార్య హైమావతి రచించిన భీష్మ రావు పుస్తకాన్ని వేదికపై ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యవక్తంగా హాజరై బీవీ రాఘవులు మాట్లాడుతూ 40 సంవత్సరాల క్రితం ప్రజల కోసం




పనిచేస్తున్న తమ పార్టీ నేత బత్తుల భీష్మ రావు, బండారు చందర్రావు లను మావోయిస్టులు పొట్టను పెట్టుకున్నారని గుర్తు చేశారు. అక్కడి నుంచి మొదలై శ్యామల వెంకటరెడ్డి, పులిరామయ్య, పట్రా ముత్యం వంటి వారిని కూడా హత్య చేశారని వివరించారు. అదే విధంగా కుంజా బుజ్జి, సున్నం రాజయ్య వంటి ఓ సుమారు 30 మంది నాయకులు ఓవైపు పాలకులు మరోవైపు మావోయిస్టుల నిర్బంధాలను ఎదుర్కొని గిరిజన ప్రజలకు అండగా నిలబడి అనేక సేవలందించారని వివరించారు. అటువంటి వారందరినీ స్మరించుకునేందుకే సంస్మరణ సభ నిర్వహించుతున్నామని అన్నారు. తుపాకులతో విప్లవం రాదని, విప్లవాన్ని ప్రజల తీసుకొస్తారని ఆనాడే కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య తదితర ముఖ్య నేతలు సైద్ధాంతికంగా వివరించారని, తమ పార్టీ అనుసరించిన సిద్ధాంతం గొప్పదని అన్నారు. కాబట్టే 40 సంవత్సరాల తర్వాత కూడా పార్టీని ప్రజలు అంటిపెట్టుకొని ఉన్నారని వివరించారు. తుపాకుల ద్వారా విప్లవం అంటే ప్రజలకు ద్రోహం చేయడమేనని, అటువంటి విధానం విప్లవానికి ద్రోహం చేయడంతో పాటు పాలకులకు మేలు జరుగుతుందని ఆ రోజే హెచ్చరించామని అన్నారు. అయినప్పటికి భూస్వాములు పంచన చేరి, పోలీసుల ఇన్ఫార్మర్లని, ఇతర రకరకాల సాకులతో రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం నాయకులను హత్యలు చేశారని అన్నారు. ప్రస్తుతం పాము తన పిల్లలను చంపుకు తిన్నట్టుగా మావోయిస్టు పార్టీ ముఖ్య నేతలు బిజెపి పంచన చేరి వ్యవహరిస్తున్న తీరును వివరించారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఆపరేషన్ కాగార్ను, హిడ్మ లాంటి అనేకమంది మావోయిస్టుల పై జరిగిన అక్రమ ఎన్కౌంటర్లను ప్రశ్నించినది సిపిఎం ఒకటేనని అన్నారు. కూనీ చేసిన వారిని సైతం రక్షించమని కోరడం కమ్యూనిస్టులు లక్షణం అని తెలిపారు. ఇప్పటికైనా మించి పోయింది లేదని ప్రజాస్వామ్య యుతంగా నిర్వహించే పోరాటాలలో కలిసి వచ్చి వామపక్ష ఐక్యత చాటాలని పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలను ఒక్కొక్కటిగా వివరించారు. అటవీ హక్కుల చట్టాన్ని రద్దు చేసే కుట్ర జరుగుతుందని తెలిపారు. పీసా, 1/70 వంటి చట్టాలకు మోడీ ప్రభుత్వం తూట్లు పోడుస్తోందని అన్నారు. మహాత్మ గాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రద్దుతో గిరిజన ప్రాంతాల్లో ఉపాధికి పూర్తిగా గండిపడుతుందని వివరించారు. అదేవిధంగా లేబర్ కోట్ల పేరుతో హక్కుల హననం జరుగుతుందని తెలిపారు. విద్యుత్ పాలసీ కారణంగా విద్యుత్ ఛార్జీలు పెరగబోతున్నాయని అన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చే ప్రయత్నం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటు పరం అవుతున్నాయని, ప్రజలకు వైద్య భరోసా కరువుతుందని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో వైద్యం అందరిని ద్రాక్షలా మారింది అనడానికి డోలిమతలే నిదర్శనమని అన్నారు. అభివృద్ధి కోసం పోలవరం నిర్మాణానికి తమ సర్వసాన్ని ధార పోసిన గిరిజనులకు సైతం అన్యాయం జరుగుతుందని అన్నారు. ప్రజలకు అన్యాయం జరుగుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రతిపక్ష నేత జగన్ ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. ప్రజా సమస్యలపై ఎటువంటి రాజీ లేకుండా పోరాటం చేసేది సిపిఎం ఒకటేనని, ఈ మేరకైనా హక్కులు సాధన, అభివృద్ధి జరిగిందంటే పోరాటాల ఫలితమేనని వివరించారు. అమరవీరుల స్ఫూర్తితో యువత ప్రజా పోరాటాలలోకి కలిసి రావాలని పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు మాట్లాడుతూ నేడు జరగబోయే




పోలవరం బంద్కు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు పోలవరం నిర్మాణం పేరుతో కాంట్రాక్టర్లకు దోచి పెట్టేందుకు గత ప్రస్తుత ప్రభుత్వాలు పోటీ పడుతున్నాయని అన్నారు. 79 శాతం నిర్మాణం పూర్తి చేసినప్పటికీ పునరావాసం కేవలం 22 మాత్రమే కల్పించారన్నారు. పోలవరం నిర్వాసితులకు పునరావాసం పరిహారం కల్పించకుండా గోదాట్లో ముంచేస్తామంటే సహించబోమని హెచ్చరించారు. పోలవరం నిర్మాణంలో భాగంగా డయాఫ్రం వాలు ఘటన వివరిస్తూ ఇటువంటి అక్రమాలను మండిపడ్డారు. మొత్తం



ప్రాజెక్టులో ఇప్పటివరకు జరిగిన అక్రమాలకు న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వానికి గిరిజనుల పట్ల కనీస గౌరవం లేదన్నారు. గిరిజనులు అంటే చైతన్యానికి, పోరాటాలకు మారుపేరని వివరించారు. గిరిజన యువత ఉపాధి కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. జీవో నెంబర్ 3 కోసం తక్షణమే ఆర్డినెన్స్ తీసుకురావాలని 100% రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. అటవీ సంపదను అదా నీ అంబానీలకు ధారాతద్దం చేయడమే లక్ష్యంగా పాలన సాగుతుందని అన్నారు. బ్రిటిష్ తరహాలో మోడీ చంద్రబాబు పాలన ఉందని మండిపడ్డారు. ఇటువంటి విధానాలను కొనసాగిస్తే ప్రతి ఊరిలో ఒక అల్లూరి పుట్టుకొస్తారని, తిరగబడతారంటూ హెచ్చరించారు. యోగి ఆదిత్యనాథ్ పాలన తీసుకొస్తామంటూ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేసిన



వ్యాఖ్యలపై స్పందించారు. ఆదిత్యనాథ్ పాలనలో తలసరి నేరాల రికార్డు ఒకరిపై ఏడున్నర కేసులు ఉన్నాయని అన్నారు. మహిళలు దళితులు మైనార్టీలే లక్ష్యంగా అక్కడ దాడులకు తెగబడుతున్నారని అటువంటి విధానాలను ఎక్కడ చేస్తామంటే ఆంధ్రప్రదేశ్ ప్రజలు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఉద్యమిస్తారని హెచ్చరించారు. గంజాయి నిర్మూలన కోసం జరిగే పోరాటాలలో యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సిపిఎం తెలంగాణ రాష్ట్ర నాయకులు బండారు రవికుమార్ మాట్లాడుతూ ఎర్ర జెండా గత వైభవాన్ని పునరుద్ధరించేందుకు అమరవీరుల స్ఫూర్తితో యువత సిద్ధం కావాలని అన్నారు. పోలవరం నిర్వాసితులకు అండగా ఢిల్లీలో పోరాటం చేయడంతో పాటు 450 కిలోమీటర్లు పాదయాత్ర చేసి నిర్వాసితులకు అండగా నిలబడింది సిపిఎం ఒకటేనని అన్నారు. ఇక్కడ ప్రజల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే శిరీష, ఎంపీ తనుజ ఎందుకు చేయలేరని మండిపడ్డారు. మోడీ ప్రభుత్వానికి ప్రత్యక్షంగా తెలుగుదేశం, జనసేన మద్దతు ఇస్తుంటే పరోక్షంగా వైసిపి మద్దతిస్తుందని అన్నారు. జీవో నెంబర్ 3 కోసం పార్లమెంట్లో ఆర్డినెన్స్ తీసుకురావాలని బిజెపి పార్టీని నిలదీయాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఈ డిమాండ్ పాలకుల ముందు ఉంచాలని సూచించారు. అదేవిధంగా రంపచోడవరం జిల్లా ఏర్పాటు సిపిఎం పోరాట ఫలితం అని అన్నారు. పార్టీలకు అతీతంగా పోరాటాలలో కలిసి రావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కామ్రేడ్ బేస్మారావు సతీమణి హైమావతి మాట్లాడుతూ గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. అమర వీరుల సంస్మరణ సభలో అత్యధిక మంది యువత పాల్గొనడం అభినందనీయమని అన్నారు. అమరవీరుల కలల్ని నిజం చేయాలని అన్నారు.

## గౌడ సర్పంచ్, ఉప సర్పంచ్ లకు ఘనంగా సన్మానం

### స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన గౌడ నాయకులను సన్మానించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ యువజన సంఘం



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 21 : రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజక వర్గంలో స్థానిక ఎన్నికలలో గెలుపొందిన సర్పంచ్ మరియు ఉపసర్పంచ్ లను సర్దార్ సర్వాయి పాపన్న గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని కన్వెన్షన్ హాల్లో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు..ఈ సందర్భంగా గెలుపొందిన సర్పంచ్ లు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాపై నమ్మకం తో గెలిపించిన గ్రామ ప్రజలకు ఎల్లపుడు రుణపడి ఉంటామని అలాగే గ్రామ పంచాయతీ అభివృధి కి ఎల్లవేళలా కృషి చేస్తామని అన్నారు..అలాగే గ్రామాల్లో అన్ని కులాలకు సంబంధించి కమ్యూనిటీ హాల్ లు ఏర్పాటు చేస్తామని, గౌడ సోదరుల అభివృద్ధి కి మా వంతు కృషి ఎల్లపుడు ఉంటుందని అన్నారు. అనంతరం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ యువజన సంఘం అధ్యక్షుడు ఎడ్ల శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ.. గౌడ సోదరుల అభివృద్ధి కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ యువజన సంఘం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని, పాపన్న గౌడ ఆశయాలను నెరవేర్చేందుకు అహర్నిశలు కృషి చేస్తామని అన్నారు..స్థానిక ఎన్నికలలో గెలిచిన గౌడ సోదరులు తమ గ్రామ అభివృద్ధి తో పాటు గౌడన్న ల అభివృద్ధి తోడ్పడాలని కోరారు అనంతరం గెలుపొందిన గౌడ సర్పంచ్ ఉప సర్పంచ్ లను శాలువ, పూల మాలల తో ఘనంగా సన్మానించారు..ఈ కార్యక్రమంలో విజయ్ గౌడ్, అశోక్ గౌడ్, సుధాకర్ గౌడ్, శేఖర్ గౌడ్, నర్సింలు గౌడ్, భాను చందర్ గౌడ్, విజయ్ కుమార్ గౌడ్, శివ శంకర్ గౌడ్, అభిలాష్ గౌడ్, రాజేందర్ గౌడ్, రామక్రిష్ణ గౌడ్,ప్రవీణ్ గౌడ్ ఉదయ్ గౌడ్, గోపాల్ గౌడ్, మణి గౌడ్, సుధాకర్ గౌడ్, సందీప్ గౌడ్, రంజిత్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, సురేష్ గౌడ్, శ్రవణ్ గౌడ్, శ్రీధర్ గౌడ్, చందు గౌడ్ మరియు గౌడ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

## భారత ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ గారిని స్వాగతం పలికిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 21: షాద్నగర్ నియోజకవర్గం నందిగామ మండలం చేగూరు గ్రామ పరిధిలోని కన్హా శాంతి వనంలో ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా కాన్హా శాంతివనంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన భారత ఉప రాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్ గారిని షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ స్వాగతం పలికారు.ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా వందలాది మంది ధ్యాన సాధకులు నేడు హార్టుఫుల్ నెస్ ప్రధాన కార్యాలయం అయిన కన్హా శాంతి వనంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ మహత్తరమైన ప్రారంభోత్సవ కార్యక్రమానికి భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, తెలంగాణ ఐటీ ,పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు,హార్ట్ఫుల్నెస్ మార్గదర్శి మరియు శ్రీరామ చంద్ర మిషన్ అధ్యక్షులు దాజీ తదితరులు హాజరయ్యారు.

# అపజయాలు సైతం విజయాలకు సోపానం

- రెండు విడతల చంద్రుని పై ప్రయోగం మూడవసారి విజయవంతం
- ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విజయాలు సాధించాలి
- సైన్స్ ఫెయిర్ ముగింపు వేడుకల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఎగ్జిబిట్స్ తిలకించిన వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్




ఖమ్మం, నేటి శుభోదయ ::: అపజయాలు సైతం విజయాలకు సోపానాలు అవుతాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పేర్కొన్నారు. స్థానిక ఎస్ఎఫ్ఎస్ పాఠశాలలో గత రెండు రోజులుగా జరుగుతున్న జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ , ఇన్స్పైర్ ఎగ్జిబిషన్ ఆదివారం సాయంత్రం ఘనంగా ముగిసింది. జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైనీ





అధ్యక్షతన జరిగిన సైన్స్ ఫెయిర్ ముగింపు వేడుకలలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి విద్యార్థులను ఉత్తేజ పరుస్తూ ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ అనేక అపజయాలనుంచి గుణపాఠం నేర్చుకుని రైట్ సోదరులు విమానాన్ని కనిపెట్టారని, అదేవిధంగా మన ఇస్రో -ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ కూడా రెండు అపజయాల తర్వాత మాత్రమే చంద్రయాన్ -3 తో సక్సెస్ అయి చంద్రునిపై మన రోవర్ని దింపగలిగామని వివరించారు. అదేవిధంగా స్థానికంగా లభించే పరిసరాల నుంచి ప్రపంచం మానవాళిని రక్షించే పెన్సిలిన్ తయారుచేసిన అలెగ్జాండర్ ఫ్లెమింగ్ గురించి వివరిస్తూ పిల్లలు తమ దైనందిన జీవితంలో ఎదురయ్యే సమస్య పరిష్కారాల దిశగా వారి ఆవిష్కరణలు ఉండాలని సూచించారు. విద్యార్థులు అంది వచ్చిన ప్రతి అవకాశాన్ని



సద్వినియోగం చేసుకొని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైనీ మాట్లాడుతూ ఈసారి జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో అత్యధిక సంఖ్యలో విద్యార్థులు ఎగ్జిబిట్స్ ను తీసుకొని వచ్చి ప్రదర్శించడం అభినందనీయం అన్నారు. 10 విభాగాలలో 743 సైన్స్ ఫెయిర్ లో, 100 ఇన్స్పైర్లో , 45 పీఎం శ్రీ పాఠశాలల ద్వారా ఎగ్జిబిట్స్ లను ప్రదర్శించారని తెలిపారు. రెండు రోజులలో దాదాపు 15 వేల మంది విద్యార్థులు ఈ ఎగ్జిబిట్స్ లను తిలకించడం హర్షనీయం అన్నారు. ఎంఈఓ లు, హెడ్మాస్టర్లు,16 కమిటీల బాధ్యులు, ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం, గైడ్ టీచర్లు సైన్స్ ఫెయిర్ ను విజయవంతం చేయడానికి సంపూర్ణ సహకారాన్ని అందించాయని పేర్కొన్నారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం తరపున విద్యార్థులకు, ఉపాధ్యాయులకు భోజన సౌకర్యం కల్పించడం అభినందనీయం అన్నారు. సైన్స్ ఎగ్జిబిట్లను దర్శించిన విద్యార్థులలో ప్రతి థీమ్ నుండి సీనియర్ విభాగంలో మొదటి బహుమతి పొందిన వారు, జూనియర్ విభాగంలో మొదటి బహుమతి పొందిన వారు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ ను ఇన్స్పైర్ ఎగ్జిబిషన్లు సందర్శించిన వైరా శాసనసభ సభ్యులు రాందాస్ మాలోత్ సందర్శించి విద్యార్థిని విద్యార్థులతో కలిసి మాట్లాడి ఎగ్జిబిట్స్ ప్రదర్శించిన తీరును అభినందించారు. విజేతలకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి , జిల్లా విద్యాశాఖ అధికారిని చైతన్య జైనీ ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ మొమెంటో, ప్రశంసా పత్రంతో పాటు ప్రత్యేకంగా అభినందించారు. ఈ ముగింపు కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారుల బృందం, 16 కమిటీలకు చెందిన కన్వీనర్లు ,కో కన్వీనర్లు బాధ్యులు డైట్ విద్యార్థులు కాలేజీ విద్యార్థులు, 900 మంది గైడ్ టీచర్లు పాల్గొన్నారు. ఈ సైన్స్ పేరును వీక్షించడానికి విచ్చేసిన విద్యార్థిని విద్యార్థులు మాట్లాడుతూ అద్భుతమైన ఆకర్షణీయమైన వినూత్నమైన ప్రదర్శనలను చూడగలిగామని తమ తమ నోటుబుక్స్ నమోదు చేసుకున్నామని వివరిస్తూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ రెండు రోజులలో హాజరైన 4500మంది విద్యార్థులకు భోజనాన్ని, ఆప్యాయ అతిధ్యాన్ని ఇచ్చి, ప్రైవేట్ పాఠశాలల యజమాన్యం వారు అందించి, అందరి మన్ననలు పొందారు.



## విజయవంతంగా పోలియో వ్యాక్సిన్ కార్యక్రమం

### కార్యక్రమంలో పాల్గొన్న చింతూరు ఏ ఎస్పీ హేమంత్.



చింతూరు డివిజన్ (నేటి శుభోదయ): జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా చింతూరు డివిజన్లో పోలియో వ్యాక్సిన్ కార్యక్రమం ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డివిజన్లో ఉన్న10,710 మంది 0 నుంచి 5 సంవత్సరాలలోపు పిల్లలకు గాను ,10,848 మందికి (అనగా ప్రక్క రాష్ట్రాల పిల్లలకు , పేరంటాలపల్లి యాత్రికులు, మోతుగూడెం సంత,కొన్ని రకాల ఫంక్షన్ కు వచ్చిన వారితో



మరియు ఇతర సంచార జాతులను కలిపి) పోలియో చుక్కలు వేయడం జరిగింది.అనగా 101% సాధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా 731 వైల్స్ ఉపయోగించడం జరిగింది. డివిజన్లో ఈ కార్యక్రమాన్ని శ్రీయుత బి. హేమంత్ ,ఏఎస్పీ, చింతూరు స్థానిక ఎంపీపీ ఎర్రంపేట పాఠశాల నందు ప్రారంభించినారు . అదేవిధంగా అన్ని మండలాలలో స్తానిక ప్రజాప్రతినిధులు కూడా పాల్గొని కార్యక్రమం విజయవంతమయ్యేందుకు సహకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి తులసి ఏపీవో ఐటీడీఏ చింతూరు ,డాక్టర్ పి పుల్లయ్య జిల్లా ఉప వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ,నాలుగు మండలాల్లో ఉన్నటువంటి వైద్యాధికారులు, తహసిల్దార్లు ,ఎంపీడీవోలు, సిడిపివోలు, ఎంఈఓలు, వైద్య సిబ్బంది, ఆశలు, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు . ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు శ్రీ శుభం నొక్వాల్ గారు, ప్రాజెక్టు ఆఫీసర్, ఐటీడీఏ అందరికీ అభినందనలు తెలియజేసినారు .అదే విధంగా రేపు మరియు మంగళవారం నిర్వహించబోవు ఇంటింటి సందర్శన కార్యక్రమంలో ఇంకా ఎవరైనా పిల్లలు వ్యాక్సిన్ వేయకుంటే గుర్తించి వారికి కూడా వ్యాక్సిన్ వేయించి పూర్తిస్థాయిలో ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు అందించడం జరుగుతుందనీ తెలియచేసారు.

# లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం

## జిల్లా ఇంచార్జి ప్రధాన న్యాయమూర్తి వెంపటి అపర్ణ

ఖమ్మం, నేటి శుభోదయ ::: లోక్ అదాలత్ కార్యక్రమం ద్వారా ప్రజలకు సత్వర న్యాయం దొరుకుతుందని జిల్లా ఇంచార్జ్ ప్రధాన న్యాయమూర్తి, రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి అపర్ణ తెలిపారు. రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం ఆదివారం న్యాయ సేవా సదన్ లో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ ను జిల్లా ఇంచార్జి ప్రధాన న్యాయమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా



ప్రధాన న్యాయమూర్తి వెంపటి అపర్ణ మాట్లాడుతూ రాజీ పడదగిన అన్ని క్రిమినల్, చెక్ బౌన్స్, మోటార్ ప్రమాద బీమా కేసులను అధిక సంఖ్యలో లోక్ అదాలత్ నందు పరిష్కరించడం జరిగిందని అన్నారు. న్యాయ సేవాధికారి సంస్థ ద్వారా ప్రీ లిటిగేషన్ కేసులు పరిష్కరించడం జరిగిందని, లోక్ అదాలత్ తో రాజీ చేసుకోవడం ద్వారా కక్షిదారులకు విలువైన సమయం, డబ్బు ఆదా అవుతుందన్నారు. కక్షిదారులు రాజీ పడడం ద్వారా ఇరు పక్షాలు గెలుపొందే అవకాశం ఉందన్నారు. ఇరుపక్షాలు గెలవడం ద్వారా



ఇద్దరి మధ్య మంచి వాతావరణం నెలకొంటుందన్నారు. ఖమ్మం అడ్వకేట్ల సంఘం అధ్యక్షులు తొండపు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ లోక్ ఆదాలత్ ద్వారా ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కారానికి కృషి చేసినట్లు తెలిపారు. ప్రత్యేక లోక్ అదాలత్ సహకరించిన భీమా కంపెనీలు, పోలీసులను అభినందించారు. ఈ సందర్భంగా లోక్



అదాలత్ ద్వారా పరిష్కారమైన ఓ రోడ్డు ప్రమాద కేసులో బాధితుడు తేళ్ల నరేంద్ర సాయి యాక్సిడెంట్ వల్ల చేయి కోల్పోవడంతో శాశ్వత అంగవైకల్యం ఏర్పడడంతో పరిహారం కోసం జిల్లా కోర్టులో కేసు దాఖలు చేయడంతో పిటిషనర్ న్యాయవాది,ఇన్సూరెన్స్ కంపెనీ న్యాయవాది హరేందర్ రెడ్డి తో మాట్లాడి కేసు రాజీ చేయగా బాధితునికి నష్ట పరిహారంగా 39 లక్షల 50 వేలు ఇవ్వడానికి ఇన్సూరెన్స్ కంపెనీ అంగీకరించడంతో లోకదాలత్ అవార్డు బహుకరించి పూల మొక్క బహుకరించారు. మరో రోడ్డు ప్రమాద కేసులో బాధితునికి 8 లక్షల రూపాయలు ఇవ్వడానికి ఇన్సూరెన్స్ కంపెనీ అంగీకరించడంతో న్యాయవాది బండారుపల్లి గంగాధర్, పిటిషనర్ న్యాయవాది దొబ్బల సురేష్ సమక్షంలో న్యాయమూర్తి



అవార్డు బహుకరించారు. ఎక్సైజ్ కోర్టు న్యాయమూర్తి గోడిసెల అఖిల 81 కేసు పరిష్కరించారు. న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో కక్షిదారులకు భోజన సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు రాం ప్రసాదరావు, సీనయ్య, మురళీమోహన్, శివరంజని, దీప, రజిని, బిందుప్రియ, మాధవి, అఖిల, పబ్లిక్ ప్రాసిక్యూటర్ శంకర్, ఇన్సూరెన్స్ ప్రతినిధులు, పోలీస్, న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు. లోక్ అదాలత్ లోపరిష్కారమైన కేసులు సివిల్ 59, క్రిమినల్ 999 ప్రమాద బీమా కేసులు 63, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 6394, కుటుంబ తగాదాలు 20, బ్యాంక్ కేసులు 144, ఈపీలు, 09, చెక్ బౌన్స్ కేసులు 370, సైబర్ క్రైమ్ కేసులు 37 మొత్తంగా 8095 కేసులు పరిష్కారం అయ్యాయి.

## యుద్ధ విద్యలో - తాతా , మనుమడు

### యుద్ధ సామిగ్రితో డా.శర్మ ప్రదర్శన



ఖమ్మం, నేటి శుభోదయ (కల్చరల్) ::: పౌరాణిక సినిమాల్లో,నాటకాలలో మాత్రమే రాజుల కాలంనాటి యుద్ధ సామాగ్రిని చూశాము. అవి తయారు చేయబడిన అసలుకు నకళ్లు. కాగా బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ వివియల్ యన్ శర్మ ఒరిజినల్ పురాతన సామాగ్రిని సంపాదించి ప్రదర్శించడం విశేషం.పురాతన వస్తువులను సేకరించి తన ఇంట్లో గల మ్యూజియంలో సందర్శకుల కోసం ప్రదర్శన కోసం వుంచే అలవాటున్న శర్మ





ఖడ్గ యుద్ధానికి సంబంధించిన తల,దేహాల రక్షణ కవచాలు, డాలు,పొడవాటి కత్తులు తదితరాలు రాజులు ఉపయోగించిన వస్తువులతో తన మనుమడైన మయూఖ్ తో పోరాట విన్యాసాలను వీడియోగా చిత్రీకరించారు.తాతా మనుమలు యుద్ధక్రీడలో పోటాపోటీగా తలపడిన దృశ్యాలు ఇందులో వున్నాయి.అదేవిధంగా శర్మ సతీమణి డాక్టర్ సంధ్య తన మనుమరాలు మిహిర తో హోరాహోరీగా పోరాడిన వైనం వీక్షకులకు ఆసక్తిని గొలిపేదిగా వుంది.అలనాటి యుద్ధ సామాగ్రి గురించి ఏ మాత్రం అవగాహన లేని నేటి తరానికి వీటిని పరిచయం చేయడం,దాడి క్రీడ ఎలా వుంటుందో చూపడం ప్రశంసనీయం.

## డి జగ్గారంలో ఘనంగా వై ఎస్ జగన్ జన్మదిన వేడుకలు



చింతూరు డివిజన్ (నేటి శుభోదయ): చింతూరు మండలం ఏడుగురాళ్లపల్లి గ్రామ పంచాయతీ లోని దొంగల జగ్గారం గ్రామంలో ఘనంగా మాజి ముఖ్యమంత్రి వర్యులు జగన్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం చేయడం జరిగింది. భారీ ఎత్తున గ్రామ ప్రజలు హాజరు అయ్యారు. దమ్ము ఉన్న నాయకుడు జగనన్న అని పలువురు గ్రామ పెద్దలు కొనియాడారు. రెండు గ్రామాల పెద్దలు, పిల్లలు అందరు పాల్గొన్నారు.

# ఆలోచింపజేసిన ఫోటోనాటిక

ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ ::: ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో ఆదివారం రాత్రి నెల నెలా వెన్నెల కార్యక్రమంలో భాగంగా ప్రదర్శించిన క్రాంతి ఆర్ట్ థియేటర్స్ వారి నెల్లూరు వారి ఫోటో నాటిక ప్రేక్షకులు ఆలోచింప జేసింది. ఈ నాటిక అద్యంతం మానవ సంబంధాలు ప్రతి తరానికి ఒక మందు తరం ఆదర్శంగా నిలుస్తుందని అటువంటి ఆదర్శవంతులు ప్రతి కుటుంబంలో ఉంటారని ఆ పెద్దలను ఫోటోల రూపంలో వారి జ్ఞాపకాలను



పదిలంగా దాచుకోవాలని విపరీత పోకడలను చాలా సున్నితంగా చాలా స్పష్టంగా విశ్లేషిస్తూ నేటి సమాజం చేస్తున్న నిర్లక్ష్యాన్ని సునిషితమైన పరిశీలనతో కూడిన బాధ్యతను గుర్తు చేస్తూ పెద్దల జ్ఞాపకాలను పదిలంగా దాచుకోవాలంటూ సందేశంతో ఆద్యంతం ప్రేక్షకులను ఆకట్టుకుంది. నెలనెలా వెన్నెల కార్యక్రమం కనుల పండుగ గా నడిచింది. కార్యక్రమంలో మొదటిగా బార్డర్ అనే లఘు చిత్రం ఇండియన్ ఆర్మీలో జాయిన్ కండి అనే సందేశంతో మరో లఘు చిత్రం మా నాన్న ప్రముఖ సినీనటులు ఎల్బీ శ్రీరామ్ స్క్రీన్ ప్లే దర్శకత్వం వహించిన లఘు చిత్రం ప్రదర్శన జరిగింది. తదనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన రైతు సంఘం రాష్ట్ర నేత నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ నెల నెల వెన్నెల కార్యక్రమం ఖమ్మం ప్రజల హృదయాలను దోచుకుందని చూస్తుండగానే వంద నెలలు పూర్తిచేసుకుని ముందుకు సాగటం అంటే చిన్న విషయం కాదని నిర్వాహకులను అభినందించారు అంతరించిపోతున్న నాటక రంగాన్ని భుజాన వేసుకొని ముందుకు



తీసుకెళుతున్న నిర్వాహకులు అభినందనీయులైతే వారికి వెన్నుదన్నుగా నిలిచి ప్రోత్సహిస్తున్న కళాపోషకులు కళాభిమానులు ప్రేక్షకులు చాలా గొప్ప వారిని అభిప్రాయపడ్డారు ఖమ్మం ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్లుగా నాటికలను సెలెక్ట్ చేస్తూ అందిస్తున్నందుకు



అభినందించారు నేడు సాంస్కృతిక రంగం తీవ్రమైన సంక్షోభంలో ఉన్నదని పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ ఉనికికి అవసరమైన కళలను మాత్రమే వినిమయ సంస్కృతిని మాత్రమే ప్రోత్సహించు విద్వేషాలను రెచ్చగొడుతూ ప్రజల మధ్యన వైశమ్యాలను సృష్టిస్తున్న తరుణంలో నెలనెలా వెన్నెల యజ్ఞం లాగా నిర్వహించటం వీటన్నింటికీ విరుగుడుగా ఇంతటి ప్రయాణాన్ని కొనసాగించడం అభినందనీయమన్నారు. ప్రజా కళాకారుడు పెంచలయ్య నెల్లూరు జిల్లాకు చెందిన అక్కడ ప్రజల్ని గంజాయి ఇతర మత్తు పదార్థాల భారీ



నుండి రక్షించే దానికోసం అక్కడ యువతను చైతన్యవంతం చేస్తుంటే గంజాయి ముఠా అత్యంత వాసవికంగా హత్య గావించడం జరిగింది ఇటువంటి సంఘటనలు చూసినప్పుడు ప్రజలను మరింత చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత ప్రజా కళాకారుల మీద ఉందని భావన కలుగుతుందని అన్నారు. డాక్టర్ బుగ్గవీటి నరసింహారావు నెల నెల వెన్నెల ప్రారంభం నాటి నుండి ఈ కార్యక్రమాల ప్రాముఖ్యతను గుర్తించి ఆనాటి నుండి పాలుపంచుకోవడం అనేది డాక్టర్ లో ఉన్న గొప్ప సుగుణం డాక్టర్ ఈ సందర్భంగా లేకపోవడం ప్రజాతంత్ర ఉద్యమంతో పాటు నెలనెలా వెన్నెలకు కూడా తీరని లోటు అని వారికి జోహార్లు అర్పించారు. ఈ సభ కార్యక్రమానికి ముందు నెల నెల వెన్నెల వ్యవస్థాపక సభ్యులు కీర్తిశేషులు డాక్టర్ బుగ్గ వీటి నరసింహారావు చిత్రపటానికి అనాబత్తుల రవీంద్రనాథ్ చిత్రపటానికి నెల్లూరు ప్రజా కళాకారుడు పెంచలయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి అతిధులు ఘనంగా నివాళులర్పించారు. ఆత్మీయ అతిథులు ఖానాపురం హవేలీ మాజీ సర్పంచ్ బుగ్గవీటి సరళ, ఈ కార్యక్రమంలో ఆత్మీయ అతిథులు పెనుగొండ శ్రీనివాసరావు, మిక్కిలినేని నరేంద్ర, డాక్టర్ వాసుదేవ్, వై విక్రం, భీమవరం పుల్లారావు, సతీష్ తదితరులు ప్రసంగించారు. కురువెల్ల ప్రవీణ్ సోమ నరసింహారావు లను ఘనంగా అభినందన సత్కార నిర్వహించారు . ఈ కార్యక్రమంలో నిర్వహకులు అన్నా బత్తుల సుబ్రహ్మణ్యం కుమార్, మోటమర్రి జగన్మోహన్రావు, డాక్టర్ నాగబత్తిని రవి, నామ లక్ష్మీనారాయణ, వేముల సదానంద్, వీరబాబు, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# శాంతి రేకులు

ఖమ్మం, నేటి శుభోదయ :::
శాంతి అంటే
జీవితంలోని ప్రతికూలత తుపానులు
నడుమ చెలరేగిన కలహాలు
వీటిని తొలగించి స్వేచ్ఛ నిజాయితీలను కలుపుకున్న విజేత
శాంతి అంటే ప్రశాంతత
కోపాన్ని నియంత్రించి శాంతిని పంచితే
ప్రభవించేజ్ఞానంసద్గుణాలు ప్రకాశమానమే..
ప్రేమ చర్యలను పక్కదారి పట్టించకోయ్
శాంతి అన్నది చిన్న కార్యమైనా
ప్రేమ విత్తనాలు నాటబడే పెద్ద సూత్రమోయ్
శాంతి అన్నది అద్భుతమైనది
శక్తి సంపద ఫలాలకి మూలమిది
మనశ్శాంతి ఉల్లాస సామరాస్యాలకి బాట ఇది
మనసులో శాంతిని నింపాలోయ్
లేకుంటే బతుకు గందరగోళమోయ్
మదిలో శాంతిని నింపుకో నీవు
అసంతృప్తి ప్రతికూల భావోద్వేగాలకు వుండదిక తావు
విజయానికి మనశ్శాంతి ధైర్యాలే కొలమానం
మనశ్శాంతికి తోవ
సామరస్యపూర్వక జీవనం
శాంతికోసం అనర్థాలను సైతం
అక్కున చేర్చుకొనేదే క్షమాగుణం
అదియే సంబంధాలను పెంచే మార్గం
శాంతికోసం ప్రతి ఒక్కరు ప్రతిన బూనాలి
ఇందుకోసం ఆ పరమాత్మను వేడుకోవాలి.

**డా.వివియల్ యన్ శర్మ,**
**పరిశోధకులు.**



## ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై వికారాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ నిరసన




నేటి శుభోదయ వికారాబాద్ 21డిసెంబర్ : వికారాబాద్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వంపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మారుస్తున్న కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ పథకానికి మహాత్మా గాంధీ పేరును తొలగించడం రాజకీయ కక్ష సాధింపు చర్యగా ముద్ర వేసింది. ప్రధాని మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. కాంగ్రెస్ నాయకులు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి గాంధీ పార్క్‌లో గాంధీ విగ్రహం వరకు భారీ ర్యాలీగా వెళ్లి నిరసన తెలిపారు. "గాంధీ పేరు తీసివేయడం ప్రజాస్వామ్యాన్ని అవమానించే చర్య" అంటూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నేతలు, యువజన నాయకులు, మహిళా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాంగ్రెస్ నేతలు కేంద్రాన్ని గట్టిగా ప్రశ్నిస్తూ, పథకం పేరును యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.

## అజీజ్ నగర్ లో నిర్వహించిన ధర్నా లో పాల్గొన్న

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్నగర్ నేర్చుకోవాలి నేటి శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 21: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో గాంధీజీ పేరు తొలగించినందుకు నిరసనగా ఏఐసీసీ పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండల అజీజ్ నగర్ లో ఆదివారం ఉదయం గాంధీజీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం షాద్ నగర్ ఎమ్మెల్యే , ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ గారు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,ఏఐసీసీ సెక్రెటరీ వంశీ చంద్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి, ఎమ్మెల్యేలు మక్కన్ సింగ్ ఠాకూర్,కసి రెడ్డి నారాయణ రెడ్డి,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు




ఏన్కూర్ , నేటి శుభోదయం:: ఏన్కూర్ మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏన్కూర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు.ఈ సందర్భంగా జగన్ అభిమానులు మాట్లాడుతూ.... జగన్మోహన్ రెడ్డికి మంచి చేయటమే తెలుసు అని, ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పాలన సాగించిన నాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు. పేదల సంక్షేమం కోసం అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో ఆయనకు ప్రత్యేక స్థానం కల్పించాయని పేర్కొన్నారు. ప్రజలకు అండగా నిలిచే నాయకత్వం భవిష్యత్తులో మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని జగన్ అభిమానులు, యువకులు, పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## వృద్ధురాలికి ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆర్థిక సహాయం



బాపట్ల నేటి శుభోదయ డిసెంబర్ 21: బాపట్ల: పక్షవాతంతో బాధపడుతున్న వృద్ధురాలికి ఆర్గనైజేషన్ సభ్యుల సహకారంతో ఆర్థిక సహాయం అందించడం ఎంతో సంతోషంగా ఉందని ఆర్గనైజేషన్ కోశాధికారి జోగి సువర్ణరాజు అన్నారు. బాపట్ల పట్టణం శారదాపూరి కాలనీకి చెందిన కలవకొల్లు వెంకటలక్ష్మి అనే వృద్ధురాలు పక్షవాతంతో బాధపడుతుండడంతో వైద్య ఖర్చులకోసం ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సువర్ణ రాజు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా పక్షవాతంతో బాధపడుతూ ఎటువంటి జీవనాధారం లేక ఇబ్బందులు పడుతూ వైద్యం చేయించుకోవడానికి కూడా ఎన్నో సమస్యలు పడుతున్న వృద్ధురాలికి తమ వంతు సహాయంగా ఆర్థిక సహాయం అందజేశామన్నారు. ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అందులో భాగంగా ఈ వృద్ధురాలికి సహాయం అందించడం చాలా సంతోషాన్ని కలిగిస్తుందని ఆర్గనైజేషన్ సభ్యులకు ఇటువంటి కార్యక్రమాలు చేయడానికి ఆమోదం తెలిపినందుకు వారి అభినందించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు,అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి, కార్యదర్శి బత్తుల సురేష్, సంయుక్త కార్యదర్శి బొగ్గవరపు శివ, పెద్దమల్లు శ్రీకాంత్, బండ్రెడ్డి అంకమ్మరావు,సుభాని, బీమా కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యకర్తల వికృత చేష్టలకు గర్జించిన టీడీపీ శ్రేణులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరం లో ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్ జగన్ పుట్టినరోజు సందర్భంగా వైసిపి పార్టీ అభిమానులు బైక్ ర్యాలీ చేస్తూ తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయానికి వచ్చి పార్టీ ఆఫీస్ ఆవరణలో జై జగన్ జై జగన్ అంటూ నినాదాలు చేస్తూ వెకిలి చేష్టలు చేస్తూ అడ్డువచ్చిన వాచ్మెన్ ను అసభ్య పదజాలంతో దూషిస్తూ అతను ఇతర సిబ్బందికి ఫోన్ చేయబోగా సెల్ఫోను లాక్కొని బూతులు తిడుతూ వెళ్లిపోయారు, దీనిలో భాగంగా ఇలాంటి దుర్మార్గపు చర్యకు టిడిపి శ్రేణులు నిరసనగా పార్టీ కార్యాలయం నుండి



పాదయాత్రగా ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ధర్నాకు దిగారు అనంతరం రెండో పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి ఇలాంటి రాజకీయ పరిణామాలు రెచ్చగొట్టే దుర్మార్గులను కఠినంగా శిక్షించి పునరావృతం కాకుండా చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, కొండబాల కర్ణాకర్, వనమా వాసు, కేతినేని హరీష్, గుత్తా సీతయ్య, మందడపు సుధాకర్, వాసిరెడ్డి భాస్కరరావు, మందపల్లి కోటేశ్వరరావు, మల్లెపాటి అప్పారావు, రాజేశ్వరి, మందపల్లి రజిని, నున్నా నవీన్, నాగండ్ల లక్ష్మణ్, నల్లమల శ్రీనివాస్, కూచిపూడి జై, తదితరులు పాల్గొన్నారు.

